

# జగనాసుర వధ

## ఎందుకు?

1. ప్రతి వ్యక్తీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, గౌరవంతో బతకాలంటే..
2. నైరాశ్యంలో కుంగిన యువత భవితకు భరోసా కావాలంటే..
3. సాధికారతతో మహిళలు సమాజాభివృద్ధిలో భాగమవ్వాలంటే..
4. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలంటే..
5. అవ్వతాతలు కడపటి జీవితాన్ని నిశ్చింతగా గడపాలంటే...
6. రాష్ట్ర ప్రగతికి ఇరుసులాంటి ఉద్యోగులు, ఉపాధ్యాయుల గౌరవం తిరిగి నిలవాలంటే..
7. అన్నదాతలు రైతన్నలు విశ్వాసంతో సాగు పండుగ సాగించాలంటే..
8. ప్రజల ధన, మాన, ప్రాణరక్షణకు అహోరాత్రం కృషి చేసే పోలీసుల ప్రతిష్ట నిలవాలంటే..
9. విధ్వంసమైన వ్యవస్థలు, వర్గాలు, రంగాలు తిరిగి జీవం పోసుకోవాలంటే..
10. సంక్షేమం వికాసం ఊపిరిగా నవ్యాంధ్ర పునర్నిర్మాణం జరగాలంటే..

జగనాసుర వధ జరగాలి. దీనికి ముహూర్తం మే 13. ప్రజలు ఆలోచించాలి. చేయి చేయి కలిపి కదం తొక్కాలి. గుర్తుంచుకోండి.

**ఇక మిగిలింది 10 రోజులే!**





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


నేడు దర్శి, నూజివీడులో

## చంద్రబాబు ప్రజాగళం సభలు

**- పవన్‌తో కలిసి కాకినాడలో రోడ్‌షో, బహిరంగసభ**

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం ప్రకాశం జిల్లా దర్శి, ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గాల్లో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. సాయంత్రం కాకినాడ రూరల్, కాకినాడ సిటీ నియోజకవర్గాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి రోడ్ షో, ప్రజాగళం సభలో పాల్గొంటారు. శుక్రవారం రాత్రి నెల్లూరులో బసచేసిన చంద్రబాబు శనివారం ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి దర్శి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు దర్శి పట్టణంలో పొదిలిరోడ్‌లోని క్లాక్ టవర్ సెంటర్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. తరువాత హెలికాప్టర్‌లో బయలుదేరి నూజివీడు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.20 నుంచి సాయంత్రం 4.50 వరకు నూజివీడు చిన్నగాంధీ సెంటర్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని హెలికాప్టర్‌లో కాకినాడ చేరుకుంటారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు కాకినాడ నడకుదురు జంక్షన్‌లోని కుసుమసత్య కళ్యాణమండపం నుంచి అన్నమగాటి, జగన్నాథపురం వంతెన మీదుగా సంతచెరువు జంక్షన్ వరకు పవన్ కళ్యాణ్‌తో కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. రాత్రి 8గంటల నుండి 9 వరకు సంతచెరువు జంక్షన్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని రాత్రికి కాకినాడలో బస చేస్తారు.

## 6, 8 తేదీల్లో ప్రధాని రాష్ట్ర పర్యటన

- వివరాలు 9పేజీలో..

పింఛన్ల మారణహోమంలో

## ఏ1 జగన్‌రెడ్డి, ఏ2 సీఎస్

*పండుటాకులపై ఇంత పైశాచికత్వమా అని చంద్రబాబు మండిపాటు*

- సీఎస్ వైఖరిని తప్పుబడుతూ ఘాటైన లేఖ రాసిన టీడీపీ అధినేత
- అధికార పార్టీకి కొమ్ముకాస్తూ వృద్ధులను ఇబ్బందిపెట్టడం దుర్మార్గం
- బ్యాంకుల్లో పింఛన్ సొమ్ము జమచేయటం సరికాదు
- మండుటెండల్లో తిరగలేక ప్రాణాలు కోల్పోతున్న అవ్వాతాతలు
- గత నెలలో 33 మంది, ఈ నెలలో ఒక్కరోజే ఆరుగురు బలి
- లబ్దిదారులకు ఇంటివద్దనే పింఛన్ ఇవ్వాలి



2

ఎవరి హయాంలో

## మేలు జరిగింది?

- ప్రభుత్వ ఉద్యోగులకు చంద్రబాబు లేఖ
- భయం గుప్పిట్లోనుంచి బయటకు రావాలని పిలుపు
- ఉద్యోగుల గౌరవం పెంచింది టీడీపీ..
- ఎన్ని ఇబ్బందులున్నా 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం
- వైసీపీ హయాంలో ఐఆర్ కన్నా ఫిట్‌మెంట్ తగ్గింపు, రివర్స్ పీఆర్సీ

# పింఛను మరణాలు ప్రభుత్వ హత్యలే!



- పండుటాకుల ఉసురు సీఎం, సీఎస్‌కు తగలకపోదు
- డబ్బులు అకౌంట్లో వేస్తే వృద్ధులు తీసుకోగలుగుతారా?
- అధికారంలోకి రాగానే రూ.4వేలు పింఛను ఇంటిదగ్గరే ఇస్తా
- ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేసి భూములు రక్షిస్తా
- మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తాం
- వెలిగొండను పూర్తి చేసి, పొదిలికి నీరు అందిస్తాం
- ఎర్రచందనం స్మగ్లర్ చెవిరెడ్డిని తరిమికొట్టండి
- పొదిలి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు
- ఎన్నికల సభకు పోటెత్తిన ప్రజా కెరటం

3

## వచ్చే ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్లు గల్లంతు!

4

93

### కౌంట్‌డౌన్ కామెంట్రీ



ప్రాసలు, పంచ్‌లతో బాబుపై విషం గక్కుదామనుకున్న జగన్ ఉత్సాహం విఫలమైంది. ప్రాసలో భాషాదోషాలు తలెత్తితే, పంచుల్లో పదాలు నోటికి రాక ఇబ్బంది పడాల్సి వచ్చింది. పంచ్‌లు ఆశువుగా పడాలిగానీ, స్క్రిప్ట్‌లోంచి పండవని జగన్‌కు ఎవరు చెప్పాలి?

*బాబుమీద బురదజల్లి*
*అలసిపోయె జలగన్నా!*
*బొంగురైన గొంతులోన*
*అబద్ధాల పగుళ్లేన..!!*

*ఎంతగొంతు చించుకున్న*
*జనం వెంట నడవరులే!*
*బాగోతం.. బండారం*
*బయటపడగ నగుబాటులె!!*

*కన్నుమూసి కనగలవా*
*నవ్యాంధ్రుల నష్టాలు!*
*ఏనాటికి కాంచలేవు*
*రాష్ట్ర ప్రజల ఇష్టాలు!!*

*పట్టుమని పదిరోజులె*
*ముందున్నవి ఎన్నికలు..!*
*ఫట్టుమని డిప్పకాయ*
*కొట్టగలరు జనాలు!!*

-మహాదేవ

ప్రజల కష్టాలు, కన్నీళ్ల నుంచి వచ్చిందే

## కూటమి మేనిఫెస్టో!

- మేలుకో ఆంధ్రుడా... ఎన్నాళ్లీ కుల, మతాలపేరుతో కుంపట్లు?
- సింగిల్ నోటిఫికేషన్‌తో ఉద్యోగాలు భర్తీచేస్తాం
- చేసిన తప్పుకు జగన్ ను వదిలిపెట్టం... చట్టపరిధిలో చర్యలు తప్పవు
- ముస్లింలు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు... గుండెల్లో పెట్టుకుంటాం
- నంద్యాల యువగళం సభలో టీడీపీ యువనేత నారా లోకేష్

5



వైసీపీ కార్యకర్తల్లా

### ఇద్దరు డీఎస్పీలు

చర్యలు తీసుకోవాలని సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు

9

### మీ ఇంటి ఆడబిడ్డకు ఇలా జరిగితే ఊరుకుంటావా.. భారతక్కా?

సోషల్ మీడియాలో టీడీపీ మహిళా నేతల మార్ఫింగ్ ఫొటోలపై అనం ఆగ్రహం

12

జగన్ పాలనలో

### ఎడారిగా రాష్ట్రం

రివర్స్ టెండర్లతో సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని మండిపడ్డ కూటమి నేతలు

11

ముస్లిం రిజర్వేషన్లపై

### జగన్‌కి చిత్తశుద్ధి లేదు

- మహ్మద్ ఇక్బాల్

12

మన ఆస్తి.. మనదని రుజువు

### చేసుకోవాలా

- భూములు దోచేసే చట్టం తెచ్చారని పవన్ ఆగ్రహం

- వివరాలు 8 పేజీలో..

జాబ్ క్యాలెండర్ పేరుతో

### జగన్ నయవంచన

- విశాఖలో ధ్వజమెత్తిన బాలకృష్ణ

- వివరాలు 8 పేజీలో..

# పింఛన్ల మారణహోమంలో ఏ1 జగన్‌రెడ్డి, ఏ2 సీఎస్

## పండుటాకులపై ఇంత పైశాచికత్వమా అని చంద్రబాబు మండిపాటు

[illegible]

- సీఎస్ జవహర్‌రెడ్డి వైఖరిని తప్పుబడుతూ ఘాటైన లేఖ రాసిన టీడీపీ అధినేత
- అధికార పార్టీకి కొమ్ముకాస్తూ వృద్ధులను ఇబ్బందిపెట్టడం దుర్మార్గం
- బ్యాంకుల్లో పింఛన్ సొమ్ము జమచేయటం సరికాదు
- మండుటెండల్లో పడేపడే తిరగలేక ప్రాణాలు కోల్పోతున్న అవ్వాతాతలు
- గత నెలలో 33 మంది, ఈ నెలలో ఒక్కరోజే ఆరుగురు బలి
- పేదల ప్రాణాలతో రాజకీయాలు వద్దు
- లబ్దిదారులకు ఇంటివద్దనే పింఛన్ ఇవ్వాలి



### అత్యంత దుర్మార్గం

[illegible]

### ఈసీ ఆదేశాలు బేఖాతర్

[illegible]

### కనీస స్పృహ కూడా లేకుండా..

[illegible]

### వృద్ధుల బాధలు కనిపించవా?

[illegible]

# ఎవరి హయాంలో మేలు జరిగింది?

- ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగులకు చంద్రబాబు లేఖ
- భయం గుప్పిట్లోనుంచి బయటకు రావాలి
- ఉద్యోగుల గౌరవం పెంచింది టీడీపీ, అన్ని విధాలా అణచివేసింది వైసీపీ
- ఎన్ని ఇబ్బందులున్నా 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం
- వైసీపీ హయాంలో ఐఆర్ కన్నా ఫిట్‌మెంట్ తగ్గింపు, రివర్స్ పీఆర్సీ

[illegible]

### ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ..

[illegible]

### ఐదేళ్ల ఇబ్బందులు చూశారు

[illegible]

### కలసికట్టుగా పని చేద్దాం

[illegible]

*ఉద్యోగసోదరా ఆలోచించండి!!*
*ఎవరిది ప్రజాస్వామ్యం?*
*ఎవరిది అరాచకస్వామ్యం?*

*ఎవరిది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వం?*
*ఎవరిది ఉద్యోగుల అణచివేత ప్రభుత్వం?*

*భయం గుప్పిట్లో నుంచి బయటకు రండి!*
*ఆలోచించండి! చర్చించండి! చైతన్య పరచండి!*

**సరైన నిర్ణయం తీసుకోండి.. ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించాలని ఉద్యోగులు, టీచర్లు, పెన్షనర్లను చంద్రబాబు కోరారు.**



చైతన్యరథం



# పింఛను మరణాలు ప్రభుత్వ హత్యలే!



- పండుటాకుల ఉసురు సీఎం, సీఎస్‌కు తగలకపోదు
- డబ్బులు అకౌంట్లో వేస్తే వృద్ధులు తీసుకోగలుగుతారా?
- పెన్షన్ల కోసం బ్యాంకులు చుట్టూ తిప్పి అవస్తలు పెట్టారు
- అధికారంలోకి రాగానే రూ.4వేలు పింఛను ఇంటిదగ్గరే ఇస్తా
- ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేసి భూములు రక్షిస్తా
- మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తాం
- వెలిగొండను పూర్తి చేసి, పొదిలికి నీరు అందిస్తాం
- ఎర్రచందనం స్మగ్లర్ చెవిరెడ్డిని తరిమికొట్టండి
- పొదిలి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు
- ఎన్నికల సభకు పోటెత్తిన ప్రజా కెరటం

మార్కాపురం/పొదిలి (చైతన్య రథం): రాష్ట్రంలో పింఛను లబ్ధిదారుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రకాశం జిల్లా పొదిలి చిన్నబజారు కూడలిలో శుక్ర వారం నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసం గించారు. రాష్ట్రంలో 1.5లక్షల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, ఒక్కో ఉద్యోగి 40మందికి పింఛ ను అందించినా.. లబ్ధిదారులకు ఇంటిదగ్గర పింఛను అందించే అవకాశం ఉండేదన్నారు. సులువుగా పూర్తి చేసే పనిని కష్టతరం చేస్తూ.. పండుటాకుల్లాంటి ముస లివాళ్లను బ్యాంకుల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో జగన్ పెన్షన్ తీసుకునే పేదవారిని, వృద్ధులను రోడ్డు మీదకు తెచ్చి పొట్టనపెట్టుకున్నాడు. ఈనెలలో అయినా పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి అందించాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి కుదరదని ఎన్నికల అధికారికి లేఖ రాశాడు. ఇప్పుడు పెన్షన్లను బ్యాంకు ఖాతాల్లో వేసి వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పి వేధిస్తున్నారు. అకౌంట్లో డబ్బులు వేస్తే వృద్ధులు తీసుకోగలరా? అని చంద్రబాబు నిలదీశారు. పాలక పక్షం రాజకీయ కుట్రలో సీఎస్ భాగం కావడం దారు ణమని, పేదల ఉసురు తగలకపోదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పింఛనుదారులకు తాను పెద్ద కొడు కులా ఉంటానని అంటూ.. కూటమి ప్రభుత్వం రాగానే నెలకు రూ.4వేల పింఛను ఇంటి వద్దే ఇచ్చే బాధ్యత తమదేనని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఎర్రచందనం స్మగ్లర్‌తో జాగ్రత్త

"40 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్న మాగుంట కుటుం బాన్ని కాదని, తిరుపతి నుంచి ఎర్రచందనం స్మగర్‌ను వైసీపీ ఎంపీ అభ్యర్థిగా తీసుకొచ్చింది. ఒంగోలు ప్రాం తానికి నాయకుడు కావాలా? స్మగ్లర్ కావాలా? అని వైసీపీ ఎంపీ అభ్యర్థి భాస్కర్‌రెడ్డిని విమర్శించారు. నల్ల మల ఫారెస్ట్‌లో ఎర్రచందనం మొత్తం మాయమయ్యే పరిస్థితి వచ్చింది. అందుకు కారకుడు భాస్కర్‌రెడ్డి. అలాంటి వ్యక్తి ఇక్కడికి వస్తే ఏం జరుగుతుందో ప్రజ లు ఆలోచించాలి అని చంద్రబాబు సూచించారు. సీఎం జగనుకు మంచి చేయడం తెలీదుకానీ, మాఫి యాలు నడపడంలో సిద్ధహస్తుడని, ఇసుక, మద్యం గనుల మాఫియా సొమ్మంతా జగను ప్యాలెసుకే చేరు తోందని చంద్రబాబు దుయ్యబట్టారు. ఉద్యోగులపై 1500 కేసులుపెట్టి వేధించిన సైకో ముఖ్యమంత్రి, 2014లో తండ్రిలేని బిడ్డనని చెప్పి ఓట్లు వేయించు కున్నాడు. 2019లో చిన్నాన్నను చంపేశారని సాను భూతి నాటకమాడి ఓట్లు కొట్టేశాడు. ఇప్పుడు గులక రాయి డ్రామా ఆడుతున్నారు.నాటకాల జగన్ రాష్ట్రానికి అవసరమా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## వెలిగొండ పూర్తిచేసి మార్కాపురం, పొదిలిని ఆదుకుంటాం

మార్కాపురం నియోజకవర్గంలో సాగునీరు లేదు, త్రాగునీరు లేదు, బోరుపడే పరిస్థితి లేదు. ఉపాధి పనులు లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు. ఈ ప్రాంతంలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రత్యేకంగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతంలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు ఇవ్వాలని గతంలో మీరు నన్ను అడిగితే ఆ పనులు పరుగులు పెట్టించాను. మెయిన్ ఛానల్ పనులు 80 శాతం పూర్తిచేశాను. రెండో ఛానల్ 60శాతం పూర్తి చేశాను. అధికారంలో ఉండి ఉంటే 2020నాటికి వెలిగొండను పూర్తిచేసి నీళ్లను అందించే వాడిని అని చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రిబ్బన్ కత్తిరించాడు గానీ, నీళ్లివ్వలేక పోయాడని, జగన్‌ది అంతా డ్రామాయేనన్నారు. తాను అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి అన్ని విధాలా ఆదుకుంటానన్నారు. పొదిలి మండలాన్ని వెలిగొండ ఆయకట్టులో చేరుస్తానని, దొనకొండ అందుబాటులో ఉంది కనుక పరిశ్రమలు వచ్చే పరిస్థితి ఉందని, రామా యపట్నం పోర్టువస్తే చాలా ఆదాయం వస్తుందని బాబు వివరించారు. జగన్ పాలనలో ఇవేమీ చేయకు న్నా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇండోనేషియాకు చెందిన ఏషియా పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమ రూ.25 వేల కోట్ల పెట్టుబడితో వస్తే దాన్ని జగన్‌రెడ్డి తరిమేశా డన్నారు. జిల్లాకు న్యాయం జరగాలంటే టీడీపీతోనే సాధ్యమని చంద్రబాబు అన్నారు.

## జగన్ ఫోటోలు పిచ్చి పరాకాష్టకు చేరింది

భూమి మనది.చుట్టూ ఉన్న హద్దు రాళ్లు, పట్టాదార్ పాసు పుస్తకంపై ఫొటోలు జగన్‌వి. ఒక మనిషి అరాచ కానికి పరాకాష్ఠ ఇది. రేపటినుంచి మీ భూమికి ఒరిజి నల్ దస్తావేజులు,పాస్‌బుక్, అడంగల్స్ ఉండవు. అన్నీ ఆన్లైన్లోనే. ఇదంతా జగన్ మాయ. మీ ఆస్తి ఇతరులకు రాయొచ్చు. తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకోవచ్చు. జవాబుదారీ తనం ఉండదు. మీరు ఆత్మహత్యలు చేసుకున్నా పట్టించు కునే వారే ఉండరు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టువల్ల ఉపయోగం లేదు. ఈ చట్టం రైతు మెడకు ఉరితాడుగా మారు తుంది. ప్రమాదకరమైన చట్టాన్ని రద్దు చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. భయంకర చట్టం తెచ్చిన జగన్‌రెడ్డిని, వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయాలి. దీనికి మార్కాపురం ప్రజలు సిద్ధం కావాలి. నేను ముఖ్యమంత్రి అయ్యాక పెట్టే రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు మీదే అని చంద్రబాబు ప్రకటించారు.

## సూపర్ సిక్స్‌తో అభివృద్ధి, సంక్షేమం

టీడీపీ, జనసేన, బీజేపీలు డబుల్ ఇంజిన్ సర్కార్ స్థాపనకు కృషి చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. రాష్ట్రం, కేంద్రం కలిసి ఏపీని అభివృద్ధి చేస్తామని, కేంద్రం, రాష్ట్ర ప్రణాళికలు కలిపి అమలు చేస్తే ప్రజ లందరికీ మేలు కలుగుతుందన్నారు. తాను ప్రకటిం చిన సూపర్ సిక్స్ పథకాలు సిసలైన సంక్షేమానికి ప్రతీకలంటూ, రాష్ట్ర మహిళలకు 4 ప్రత్యేక కార్య క్రమాలు ప్రకటించామన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1,500, ఐదేళ్లలో 90వేలు అందిస్తామని, తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఎందరుంటే అందరికీ ఇస్తామని, ప్రతి ఇంటికీ ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయా ణం కల్పిస్తామని చెబుతూ, కేంద్రం నారీశక్తి పేరుతో 3కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్ద నుందని వివరించారు. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షలు వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నామన్నారు.

జాబు రావాలంటే బాబు రావాలన్న యువత కాంక్ష ను గెలిపిస్తూ సీఎంగా తొలి సంతకం మెగా డీఎస్సీపైనే నని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్ర యువతకు 5ఏళ్ల లో 20లక్షల ఉద్యోగాలు అందిస్తా మని, నిరుద్యోగులకు ప్రతినెల రూ.3వేలు భృతి అంది స్తామన్నారు. చంద్రన్న బీమాను పునరుద్ధరి స్తామని, మరణానికి రూ.5లక్షలు, ప్రమాదంలో మరణిస్తే రూ.10లక్షలు ఇస్తామన్నారు. ఆరోగ్య బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ.20 లక్షలు వరకు ఉచిత వైద్యం అందించే ఏర్పాటు చేస్తామన్నారు.

## బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనారిటీలను ఆదుకుంటాం

మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్లు అందివ్వనున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఖబరస్తాన్, ఈద్గాలకు స్థలాలు కేటాయిస్తామని, ప్రభుత్వోద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. హజ్ యాత్రకు లక్ష ఆర్థికసాయం, రూ.5లక్షల వడ్డీలేని రుణాలు ఇప్పించే బాధ్యత తనదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసామని, బీసీలకు బీసీ డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఎస్సీలకు జిల్లాల వారీగా రిజర్వేషన్ క్యాటగిరీ అమలు చేస్తామని మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మార్కాపురం నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులు నారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఎంపీగా గెలిపించాలని చంద్రబాబు కోరారు.

## మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు హామీ

మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పొదిలి మండలానికి తాగు, సాగు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటానన్నారు. రింగ్ రోడ్డు ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిసానని, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులంతా కలిసి మే 13న రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలను విజయవంతం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# వచ్చే ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్లు గల్లంతు!



- ఎన్నికల యుద్ధంలో 5 కోట్ల ప్రజలదే గెలుపు
- విధ్వంసం..అభివృద్ధికి మధ్య జరిగే ఎన్నికలివి
- సైకో వస్తే రాష్ట్రానికి భవిష్యత్తే ఉండదు..
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే మలి సంతకం
- ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు నాదీ పూచీ..
- మళ్లీ జన్మంటూవుంటే తెలుగుగడ్డపైనే పుడతా
- నెల్లూరు ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన

నెల్లూరు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రావు. బందిపోటు దొంగ, విధ్వంస కారుడిని తరిమేయడానికి సిద్ధంగా ఉన్నారా? యువత భవిష్యత్ బాధ్యత మా ఇద్దరిదీ. ఈ ఎన్నికల్లో 160కి పైగా అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలు గెలుస్తాం అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరులో శుక్రవారం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి రోడ్‌షో నిర్వహించిన అనంతరం పెద్దఎత్తున నిర్వహించిన ప్రజాగళం ఎన్నికల సభలో అనర్గళంగా ప్రసంగించారు. రాష్ట్రాభివృద్ధి, తెలుగుజాతి అభివృద్ధి సాధ్యమవ్వాలంటే సైకోను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇవి ధర్మాధర్మాలకు, విధ్వంసం అభివృద్ధి మధ్య జరిగే ఎన్నికలు. జగన్ అహంకారానికి జనం ఆశలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. ఈ ఎన్నికల్లో కూటమితో గెలుపు. రాతియుగం పోతుంది. స్వర్ణయుగం రానుందని చంద్రబాబు ఉద్వేగంతో ప్రకటించారు. రేపటినుంచి ప్రారంభమవుతున్న పోస్టల్ బ్యాలెట్‌లో ఉద్యోగులంతా 100కి 100 శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు కోరారు.డబ్బులతో,కుట్రతో రాజకీయాలు చేయాలని చూస్తున్న దగాకోరు వైసీపీని చిత్తుగా ఓడించాలన్నారు. డబ్బు ప్రలోభాలకు పాల్పడుతున్న వైసీపీ ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్‌లో దోచుకున్నదేనని, ఆ పార్టీని రానిస్తే రాష్ట్రాన్ని మరోసారి దోచేస్తుందని హెచ్చరించారు.

**ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే రెండో సంతకం**

పాసు పుస్తకాలపై జగన్ బొమ్మేంటి? జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువచ్చారు. ఈ చట్టం వస్తే పట్టాదారు పాసు పుస్తకం ఉండదు. పత్రాలు ఉండవు. భూముల రికార్డులన్నీ ఆన్‌లైన్‌లోనే ఉంటాయి. ఆస్తులు అమ్మాలన్నా.. కొనాలన్నా జగన్ అనుమతి కావాలి. ప్రజల ఆస్తులపై జగన్ పెత్తనమెందుకు? దుర్మార్గుడు మళ్లీ గెలిస్తే ప్రజలకు భవిష్యత్తు లేదు. ఆస్తులకు భద్రత లేదు. అధికారంకలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైన, రెండో సంతకం ల్యాంట్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనా పెడతానని చంద్రబాబు ప్రకటించారు.

**ముస్లింల రిజర్వేషన్లు కాపాడే బాధ్యత నాది**

ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడుతాం. ముస్లింలకు ప్రత్యేక బడ్జెట్ తీసుకొస్తాం. ముస్లింలకు హజ్‌హౌస్ నిర్మిస్తాం. మక్కా యాత్రకు రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తాం.రంజాన్ తోఫా,దుల్హన్ పునరుద్ధరిస్తాం. మౌజన్, ఇమాంలకు గౌరవవేతనం పెంచుతాం. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ పొత్తుకు ముందుకొచ్చారు. రాష్ట్రం కోసం మూడు పార్టీలు త్యాగం చేశాయి. రాష్ట్రంలో వార్ వన్‌సైడ్ అయింది. ప్రజలు గెలబోతున్నారు. రాష్ట్రం నిలుస్తుంది. పిల్లల భవిష్యత్తు బంగారమయమవుతుందని చంద్రబాబు ప్రకటించారు.

**జగన్ కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తాం**

మేమువస్తే సంక్షేమ పథకాలు రద్దవుతాయని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. జగన్ ఇచ్చేది రూ.10, దోచేది రూ.100. మేం ఆదాయం సృష్టించి సంక్షేమం అమలు చేస్తాం. ఆడబిడ్డకి ప్రతినెల రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికీ రూ.15000 ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. కూటమి వచ్చాక మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తా. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. నెలకు నిరుద్యోగ యువతకు రూ.3వేలు భృతి అందజేస్తాం.రైతును రాజుగా చేస్తాం. ఏప్రిల్‌నుంచి 4వేల పింఛన్ అందజేస్తాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛను. అని చంద్రబాబు ప్రకటించారు. జగన్ శవ రాజకీయాలు చేస్తున్నాడని, లక్షన్నర మంది సచివాలయం సిబ్బందితో పింఛన్లు ఇవ్వవచ్చు. పింఛన్ల పేరుతో 33 మంది వృద్ధులను చంపేశారు. పింఛన్లు బ్యాంకుల్లో జమ చేసి వృద్ధులకు ఇబ్బంది పెట్టారు. ఇది న్యాయమా? అని చంద్రబాబు నిలదీశారు. చంద్రన్న బీమా కింద ప్రమాద మరణానికి రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలిసామన్నారు. ఆర్యోగ బీమా ప్రతి ఒక్కరికి రూ.25 లక్షలిస్తామని వెల్లడించారు. నాయి బ్రాహ్మణులకు న్యాయం చేస్తామని, కూటమి వచ్చాక బీసీ డిక్లరేషన్ తీసుకువస్తామని, బీసీలకు ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు ఖర్చు పెడతామన్నారు. కాపుల సంక్షేమానికి రూ.15 వేల కోట్లు బడ్జెట్‌లో పెడతామని, క్రిష్టియన్ల సంక్షేమానికి మాది పూచీ అన్నారు. రవాణ రంగ డ్రైవర్లకు ఏడాదికి రూ.15వేలిస్తామని, యువతకు చేయూతనిచ్చి బంగారు భవిష్యత్తు ఇస్తామన్నారు. స్కిల్ గణన చేసి యువతకు శిక్షణ ఇస్తామని బాబు ప్రకటించారు.

**వేమిరెడ్డికి విజయాసాయిరెడ్డికి పోలికా?**

పవన్ రాజకీయాల్లో ట్రగుల్ అయ్యాడు. పోరాడాడు, నిలదొక్కుకున్నాడు. అది జీవితం నేర్పిన పాఠం. సరైన సమయంలో సరైన నిర్ణయం ముందుకు తీసుకెళ్తుంది. నారాయణ సాధారణ కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారు. వేమిరెడ్డికి, విజయసాయిరెడ్డికి ఏమైనా పోలికా? నెల్లూరును దోచుకోవడానికే విజయసాయిరెడ్డి వచ్చారు.

జగన్ అరాచకాలకు రాష్ట్రం నాశనమైతుందని తిరుగుబాటు చేసిన వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. వెంటబడి వేధించినా, కేసులు పెట్టినా శ్రీధర్ రెడ్డి, నారాయణ రెడ్డి పోరాడారు. వాళ్లను గెలిపించుకుని నెల్లూరు జిల్లా అభివృద్ధి సాధించడం మన బాధ్యత అని చంద్రబాబు పిలుపునిచ్చారు. మళ్లీ జన్మంటూవుంటే తెలుగు గడ్డపైనే పుట్టి తెలుగు ప్రజల రుణం తీర్చుకుంటానని చంద్రబాబు వినమ్రంగా ప్రకటించారు.

## అప్పుడు దణ్ణం పెట్టాడు..

# ఇప్పుడు భయపెడుతున్నాడు!

- బెదిరిస్తూ.. ఓట్లు అడుగుతున్న జగన్
- ఆరాటం తప్ప.. రాష్ట్ర భవిష్యత్తు పట్టదు
- టీడీపీ బీజేపీ జనసేన.. ప్రగతి చోదకాలు
- నెల్లూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ప్రజాగళం సభలో జనసేనాని పవన్ కల్యాణ్



నెల్లూరు (చైతన్యరథం): 2019 ఎన్నికల్లో దణ్ణం పెట్టి ఓట్లు అడిగిన జగన్, ఇప్పుడు వేలు చూపించి ప్రజలను భయపెట్టి ఓట్లడిగే స్థాయికి వచ్చాడు. ఇదీ జగన్ అసలు నైజం అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. మన మతి ఎంతో గతి అంతే అంటూ.. జగన్‌ను స్ఫూర్తిగా తీసుకుంటే యువత అలాగే తయారవుతుందన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల సభలో ఆయన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నాకు జ్ఞానమిచ్చిన నేల నెల్లూరు. ఇంతటి పోరాటానికి, జగన్‌వంటి దుర్మార్గుడితో తలపడటానికి నెల్లూరే బీజం వేసింది. అలాంటి నేలలో మరోసారి ఇంతటి ప్రజాభిమానం మధ్య ముందుకు రావడం ఆనందాన్నిచ్చింది. జగన్‌లాంటి వ్యక్తికి కేవలం ఎన్నికలే అజెండా. ప్రజల సమస్యలు అతడికి పట్టవు. కేవలం ఎన్నికల వేళ మాత్రమే బయటకు వస్తాడు. భావితరాల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే మనస్తత్వం అతడికి లేదు అని ధ్వజమెత్తారు.

**యువశక్తితో 2047కు సూపర్ పవర్‌గా భారత్**

90వ దశకాల్లో చంద్రబాబు విజన్ 2020 అంటే ఏం జరుగుతుంది? అనే ఆసక్తి ఉండేది. అయితే ఈరోజు హైదరాబాద్‌ను చూస్తే, అక్కడున్న అభివృద్ధిని పరిశీలిస్తే భవిష్యత్తు కోసం అప్పట్లోనే చంద్రబాబు ఆలోచించిన తీరు గొప్పగా అనిపిస్తుంది. ఇప్పుడు మరోసారి విజన్ 2047తో ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని ప్రపంచలోనే సూపర్ పవర్ చేసేందుకు ముందుకు వస్తున్నారు. దీనిలో యువత భాగస్వామ్యమే ప్రధానం. యువతలోని శక్తికి పదునుపెడితే అది దేశ అభివృద్ధికి ఇంధనంగా మారుతుంది. అలాంటి యువతరాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి అధికంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం అనేది మా లక్ష్యం. దీనికి యువతను అన్ని రంగాల్లో సంసిద్ధం చేస్తాం. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రాగానే యువత నైపుణ్య గణన చేపడతాం. వారిలోని ప్రతిభ, ఆసక్తిని తగిన విధంగా మదించి, దానికి అనుగుణంగా శిక్షణనిచ్చే బాధ్యత తీసుకుంటాం. ఇది యువత భవిష్యత్తుకు, అలాగే దేశ భవిష్యత్తుకు ప్రయోజనంగా మారుతుంది. వారి నైపుణ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించే ప్రక్రియను చేపడతాం అని పవన్ స్పష్టం చేశారు.

**రాష్ట్రాభివృద్ధికి అందరి సహకారం అవసరం**

ఒక దేహానికి ఒక రక్తనాళం ఎలా అయితే సరిపోదో ఒక రాష్ట్రానికి ఒక నాయకత్వం కూడా సరిపోదు. అందరి ఆలోచనలు, విజన్, ప్రణాళిక, ఆచరణ ఉంటే తప్ప ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధిలో పురోగమించదు. దీనికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం అనే కోణంలోనే తెలుగుదేశం పార్టీ నిర్మాణం, బీజేపీ శక్తి, జనసేన పోరాటబలం కలగలిపిన నాయకుల సమూహంతోనే ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. ఇది ఆంధ్రప్రదేశ్‌కు కొత్త దశ, దిశా చూపుతుంది. మళ్లీ రాష్ట్రం వెలుగులు చిందించేలా ప్రయాణం మొదలుపెడుతుంది. జగన్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం విడిచి పారిపోతాం అని చాలామంది చెబుతున్నారు. ఎక్కడికి పారిపోతాం.. ఎందుకు వలస వెళ్తాం. ఇది మన నేల, మన రాష్ట్రం. జగన్‌లాంటి దాష్టికులతో పోరాడాలి తప్ప పారిపోవడం సరికాదు. ఓ చెట్టు మీద పక్షి అయితే వలస వెళ్లిపోతుంది. మనం ఈ నేలలోనే వేళ్లానుకున్న చెట్టులాంటి వాళ్లం. ఎక్కడికి వెళ్తాం..? అంతా సమష్టిగా జగన్‌లాంటి వారితో పోరాడాలి. మన నేలలో మనమే ఉంటాం అని చాటి చెప్పాలి. మన హక్కుల్ని మనం కాపాడుకోవాలి. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అండగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా పాలన సాగిస్తాం. నెల్లూరు కూటమి ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.. కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించండి అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## నెల్లూరు-తిరుపతి-చెన్నైని ట్రైసిటీగా అభివృద్ధి చేస్తాం

నెల్లూరు- తిరుపతి- చెన్నైని ట్రైసిటీగా అభివృద్ధి చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. టిడ్కో ఇళ్లకు వైకాపా రంగులు వేసుకున్నారని ఎద్దేవా చేస్తూ, కూటమి వచ్చాక 48 వేల ఇళ్లు అర్హులకు అందజేస్తామన్నారు. నెల్లూరులో ఇంటి జాగా లేని ప్రజలకు స్థలమిచ్చి ఇళ్లు కట్టిస్తాం. నారాయణ మంత్రిగా ఉన్నపుడు నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.525 కోట్లు ఖర్చు చేశారు. రూ.735 కోట్లతో సీసీ రోడ్లు వేశాం.

రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా జరిపారు. కాపుభవన్, బీసీ భవన్, అంబేద్కర్, బాబు జగజ్జీవన్ భవనాలు, ఘోషా ఆస్పత్రి, మైనార్టీ బాలికల కళాశాల, చేపల మార్కెట్, మటన్ మార్కెట్ నిర్మించారు. మున్సిపల్ పాఠశాలను అభివృద్ధి చేశారు. 7 అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీర్చారు. నెల్లూరు జిలా అభివృద్ధికి రూ.5,200 కోట్లు ఖర్చు చేసిన వ్యక్తి నారాయణ. వైసీపీ పాలనలో ఒక్క రూపాయి ఖర్చు చేశారా? నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డిని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు.



# ముస్లింల భద్రతకు పూర్తి భరోసా మాది

## నంద్యాల యువగళం సభలో యువత ప్రశ్నలకు లోకేష్ సమాధానాలు

(6వ పేజీ తరువాయి)



**షేక్ నిజాం, యాంకర్:** 2014 మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్, మోదీ ఫోటోలు ఉన్నాయి. ఇప్పటి మేనిఫెస్టోలో మోదీ ఫోటో ఎందుకు లేదు?

**నారా లోకేష్:** అది బీజేపీ సిద్ధాంతపరంగా నిర్ణయం తీసుకుంది. కేంద్రంలో సింగిల్ మేనిఫెస్టో విడుదల చేశారు.ఎన్డీయే పాలితరాష్ట్రాల్లోవారి సొంత మేనిఫెస్టో ఇవ్వాలనుకుంటే మోదీ ఫోటో లేకుండా ఇవ్వాలని వారు నిర్ణయం తీసుకున్నారు. దీనిని కూడా రాజకీయం చేస్తున్నారు. ఇచ్చిన ప్రతి హామీ మేం నిలబెట్టుకుంటాం.

**షేక్ నిజాం, యాంకర్:** సూపర్ సిక్స్ హామీలు బాగున్నాయి. మేనిఫెస్టో రూపకల్పనలో మీ భాగస్వామ్యం ఉందా?

**నారా లోకేష్:** యువగళం ద్వారా 3132 కి.మీ పాదయాత్ర చేశా. ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకున్నా. అవి తెలుసుకున్న తర్వాత చంద్రబాబునాయుడు, పవనన్నతో చర్చించి బాబు-సూపర్ 6 హామీలు రూపొందించాం. ఆ మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి కష్టాలు, కన్నీరు నుంచి ఆ మేనిఫెస్టో రూపొందించడం జరిగింది. హామీలను అమలు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**యువతి:** ఫార్మ్ డీ స్టూడెంట్‌ను నేను. ఇది కొత్త కోర్సు. ఏదైనా ఆసుపత్రికి వెళితే మాకు మినిమమ్ రెస్పెక్ట్ లేదు. గ్రాడ్యుయేషన్ తర్వాత మాకు ఏమైనా ఉద్యోగాలు ఉంటాయా?

**నారా లోకేష్:** ఎకో సిస్టమ్ ద్వారా ఆటోమేటిక్‌గా ఉద్యోగాలు వస్తాయి. ఫార్మ్ డీ విషయంలో పరిశీలించిన తర్వాత స్పందిస్తా.

**షేక్ నిజాం, యాంకర్:** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అంటున్నారు. మరోవైపు టౌన్ సర్వీసులు లేవు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

**నారా లోకేష్:** దామాషా ప్రకారం పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

**షేక్ నిజాం, యాంకర్:** ఐటీగా ఏం నగరాన్ని ఎంచుకుంటారు?

**నారా లోకేష్:** విశాఖలో ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

**యువతి:** నంద్యాలలో సీడ్ పార్క్ ను చంద్రబాబు ఘనంగా ప్రారంభించారు. వైసీపీ రాగానే నిలిచిపోయింది. మీ ప్రభుత్వంలో ఎలాంటి పనులు చేస్తారు?

**నారా లోకేష్:** నంద్యాల పట్టణంలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేస్తాం. ఆగిపోయిన జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టు, మెగా సీడ్ పార్క్, అబ్దుల్ హక్ యూనివర్సిటీ. ఉర్దూ యూనివర్సిటీ పనులు పూర్తిచేస్తాం.

**యువకుడు:** మీ ప్రభుత్వం వస్తే వాలంటీర్లను తీసేస్తామంటున్నారు. వారి జీతాలు పెంచాలి.

**నారా లోకేష్:** వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. వారి జీతాలను రూ.10వేలకు పెంచుతాం. వారిని ప్రజాప్రతినిధులతో అనుసంధానిస్తాం. అప్పుడే మెరుగైన సంక్షేమ పథకాలు అందించగలం.

**యువతి:** ఉద్యోగం కోసం హైదరాబాద్, బెంగళూరు వెళ్లాల్సిన పరిస్థితి. వైనాట్ ఏపీ?

**నారా లోకేష్:** వైనాట్ ఏపీ అని మీరు అంటున్నారు.. మేలుకో ఆంధ్రుడా అని మేం అంటున్నాం. ఎన్నాళ్లు కులం, మతం పేరుతో ఓట్లేస్తాం. ఒక్క అవకాశం పేరుతో జగన్ రెడ్డి అంతా నాశనం చేశారు. కోడిగుడ్డు మంత్రి వల్ల హెచ్ఎస్‌బీసీ పొరుగున తెలంగాణ రాష్ట్రానికి వెళ్లిపోయింది. ఫస్ట్ టైం ఓటర్లు.. ఎవరైతే మీకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తారో, మీ భవిష్యత్ గురించి ఆలోచిస్తారో, పరిశ్రమలు తీసుకువస్తారో వారిని గెలిపించాలి.

**యువతి:** ఆదోనిలో అన్న క్యాంటీన్ ద్వారా రైతులకు రూ.5కే భోజనం పెట్టారు. తిరిగి అన్న క్యాంటీన్లను తీసుకువస్తారా?

**నారా లోకేష్:** మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తాం. మూడు పూట్లా భోజనం పెడతాం. మేనిఫెస్టోలో కూడా ఈ హామీని పొందుపర్చడం జరిగింది.

**యువతి:** అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతోంది. నిత్యం ఎక్కడో చోట అత్యాచారం జరుగుతోంది. దిశా యాప్ వల్ల ఉపయోగం లేదు.

**నారా లోకేష్:** అధికారంలో ఉన్న వారే మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో మా తల్లిని అవమానిస్తే జగన్ రెడ్డి ప్రోత్సహించారు. చంద్రబాబు అంటే రౌడీలకు భయం. చట్టాలు అందరికీ సమానంగా అమలు చేసేవారు. ఈ ప్రభుత్వంలో చట్టం కొందరికి చుట్టం అయింది. కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ రీవ్యాంప్ చేయాలి. మహిళలను గౌరవించే విధంగా విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

**షేక్ నిజాం, యాంకర్:** లక్షల్లో టిడ్కో ఇళ్లు కట్టినా ఇప్పటికీ లబ్ధిదారులకు అందలేదు. దీనికోసం ఏం చేస్తారు?

**నారా లోకేష్:** గతంలో టిడ్కో ఇళ్లను నాణ్యతలో రాజీపడకుండా నిర్మించాం. ఆయా టిడ్కో కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషిచేశాం. వచ్చే ప్రభుత్వం వీటన్నింటిని ముందుకు తీసుకెళుతుంది.

**యువకుడు:** ముస్లింలు అంటేనే బీజేపీ పట్ల వ్యతిరేకతతో ఉంటారు. అలాంటి బీజేపీతో మీరు పొత్తు పెట్టుకున్నారు. మాకు ఎలాంటి భద్రత, భరోసా ఇస్తారు? నంద్యాలలో ముస్లింలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలి.

**నారా లోకేష్:** టీడీపీ-బీజేపీ పొత్తు కొత్త కాదు. 2014లో పెట్టుకున్నాం. ఆ సమయంలోనే రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు తీసుకు వచ్చాం. రంజాన్ సమయంలో మసీదులకు నిధులు ఇచ్చాం. టీడీపీ హయాంలో మైనార్టీలపై ఏనాడూ దాడులు జరగలేదు. మీకు అన్ని విధాల అండగా ఉంటాం. నంద్యాలలో 10వేల ఇళ్ల నిర్మాణానికి పనులు ప్రారంభిస్తే వైసీపీ వచ్చిన తర్వాత నిలిపివేశారు. భూదందాలు తప్ప సండే ఎమ్మెల్యే ఏనాడూ పట్టించుకోలేదు.

**యువకుడు:** స్థానిక సంస్థల్లో పోటీకి నేను రెండు సార్లు నామినేషన్ వేస్తే.. వైసీపీ నాయకులు అనేక ఇబ్బందులు పెట్టారు. పోటీచేసి ఉంటే నేను సర్పంచ్ లేక ఎంపీటీసీ అయ్యేవాడిని. నన్ను తిరగనివ్వకుండా నా స్వేచ్ఛను హరించారు.

**నారా లోకేష్:** యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలి. తెలుగుదేశం ఏనాడు వైకాపా నాయకులను ఇబ్బంది పెట్టలేదు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ జగన్మోహన్ రెడ్డిని జైల్లో పెట్టలేదు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ఏ తప్పు చేయని చంద్రబాబునాయుడును 53 రోజులు జైల్లో పెట్టారు. జైల్లో ఉన్నా, బయట ఉన్నా సింహం సింహమే. అందుకే జగన్‌ను వేటాడేందుకు వచ్చింది ఈ సింహం. జగన్మోహన్ రెడ్డిని చంద్రబాబునాయుడు వదిలిపెట్టరు. ఆయన చేసిన ప్రతి తప్పుకు చర్యలు మేం తీసుకుంటాం, వదిలిపెట్టం. మీ లాంటి యువకులను ఈ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టింది. ఎంపీటీసీగా, సర్పంచ్‌గా పోటీచేయాలనుకుంటే వారి పిల్లలపై కేసులు పెట్టారు. పాస్ పోర్టులు రాకుండా చేశారు. నెల రోజుల్లో మన ప్రభుత్వం వస్తుంది. అక్రమ కేసులు ఎత్తివేసే బాధ్యత తీసుకుంటాం.

**షేక్ నిజాం, యాంకర్:** పారిశ్రామికవేత్తలకు మీరు ఎలాంటి భరోసా ఇస్తారు. మీ పాలసీ ఏమిటి?

**నారా లోకేష్:** చాలా మంది పారిశ్రామికవేత్తలు నన్ను కలిశారు. ప్రోత్సాహకాలు ఇచ్చి పరిశ్రమలు తీసుకువస్తాం. చంద్రబాబు అనేక పరిశ్రమలను తీసుకువచ్చారు. కియాను తీసుకువచ్చింది చంద్రబాబు. పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకువస్తాం. అందుకు కావాల్సిన పాలసీ రూపొందిస్తాం.



**పురందేశ్వరి:** కోవిడ్ సమయంలో మా నాన్న చనిపోయారు. ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సాయం అందలేదు. నేను, మా చెల్లి చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాం.

**నారా లోకేష్:** నెల రోజులు ఓపిక పట్టండి. మిమ్మల్ని, మీ చెల్లిని చదివించే బాధ్యత తెలుగుదేశం-జనసేన తీసుకుంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పూర్తిస్థాయిలో అమలుచేస్తాం.



**సద్దాం హుస్సేన్ :** గత ఐదేళ్లుగా జాబ్ కేలండర్ విడుదల చేస్తానని జగన్ మభ్యపెట్టి మోసం చేశారు. కోచింగ్‌ల కోసం తల్లిదండ్రుల వద్ద చేయిచాచి మేం డబ్బులు అడిగే పరిస్థితి. మీరు మెగా డీఎస్సీ ప్రకటిస్తామన్నందుకు సంతోషంగా ఉంది. మీపై మాకు నమ్మకం ఉంది. 25వేల పోస్టులు భర్తీ చేస్తామని మాట ఇవ్వాలి.

**నారా లోకేష్:** డీఎస్సీ ద్వారా ఎన్ని పోస్టులు భర్తీ అనేది ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. ఐదేళ్లలో పెండింగ్ పోస్టులు భర్తీ చేస్తాం. సింగిల్ నోటిఫికేషన్ ద్వారా ప్యూన్ నుంచి గ్రూప్స్ వరకు పోస్టులు భర్తీ చేస్తాం. యూనిఫైడ్ జాబ్ కేలండర్ తీసుకువస్తాం.

# నారా లోకేష్‌కు దివ్యాంగుల ధన్యవాదాలు



నంద్యాల(చైతన్యరథం): నంద్యాలలోని ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ వద్ద నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యాన దివ్యాంగులు శుక్రవారం యువనేత లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ రూ.3వేల నుండి రూ.6 వేలకు పెంచుతూ మేనిఫెస్టోలో పెట్టడంపై వారు ధన్యవాదాలు తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా నంద్యాలకు వచ్చినప్పుడు దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి పెన్షన్‌ని పెంచాల్సిందిగా కోరారు. దీనిపై లోకేష్ సానుకూలంగా స్పందించి దాన్ని అమలు చేయడానికి మేనిఫెస్టోలో పొందుపరిచేలా కృషిచేశారు. నారా



లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన వారిలో మస్తాన్ వలీ, దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయ కార్యదర్శి మధు, సంఘం కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

చైతన్యరథం

## లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన

# నంద్యాల ముస్లిం ప్రముఖులు









నంద్యాల(చైతన్యరథం): ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కలిసిరావాలన్న నారా లోకేష్ పిలుపునకు విశేష స్పందన లభిస్తోంది. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ అధ్వర్యంలో ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీకి చెందిన షేక్ అబ్బాస్ తో పాటు 100 మంది అనచరులు, మాజీ కౌన్సిలర్ షేక్ మూర్తజావలి శుక్రవారం లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. నంద్యాల పట్టణం ఎస్ఎస్ కళ్యాణ మండపంలోని యువగళం క్యాంప్‌లో వీరందరికీ పసుపు కండువాలు కప్పి యువనేత పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల పట్ల వైకాపా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు. ముస్లిం మైనార్టీలకు అన్ని విధాల అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం.

టీడీపీ హయాంలో రంజాన్ తోఫాతో పాటు దుల్హన్ పథకం, రంజాన్ సమయంలో మసీదుల మరమ్మతులకు నిధులు, షాదీఖానాలు, హజ్ యాత్రకు వెళ్లేవారికి సబ్సిడీ అందించాము. వచ్చే కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు అన్ని విధాల అండగా నిలుస్తాం. పార్టీలో చేరిన వారు తెలుగుదేశం విజయానికి కృషిచేయాలని కోరారు.







## మన ఆస్తి.. మనదని రుజువు చేసుకోవాలా

**- భూములు దోచేసే చట్టం తెచ్చారని పవన్ ఆగ్రహం**



కైకలూరు: వైకాపా ప్రభుత్వం యువతను గంజాయి మత్తుకు బానిస చేసిందని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ విమర్శించారు. జగన్ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదన్నారు. ప్రైవేటు ఆస్తులనూ వైసీపీ నేతలు రాయించేసుకుంటారన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు ఈఎన్నికలు ఎంతో కీలకమని, ఆలోచించి ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. ఏలూరు జిల్లా కైకలూరులో శుక్రవారం నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్ ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల కోసం గళమెత్తిన పార్టీ జనసేన అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భయపడకుండా బతకాలన్నదే తన కోరికన్న పవన్.. సమస్యల పరిష్కార బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. వైకాపా పాలనలో 112 మంది జర్నలిస్టుల పై దాడులు జరిగాయి. 430 కేసులు నమోదు చేశారు. మీడియాను కట్టడి చేసేందుకు జీవో నెంబర్ 1 తీసుకొచ్చారు. అసెంబ్లీలో చర్చ జరగకుండానే, భూములు దోచేసే చట్టం తీసుకొచ్చారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాల్లో పెట్టిన దీపంలా అవుతాయని హెచ్చరించారు. జగన్ పార్టీ అధికారంలోకి వస్తే మన ఆస్తులను రాయించుకుంటారని విమర్శించారు. మన ఆస్తి.. మనదని రుజువు చేసుకోవాలా? 90రోజుల్లో రుజువు చేసుకోకపోతే దోచుకుంటారా? వంద గజాల భూమి ఉన్న వ్యక్తి కూడా న్యాయం కోసం హైకోర్టు తలుపు తట్టాలా అని పవన్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే కైకలూరు నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మిస్తానని హామీఇచ్చారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని మాటిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఓటు పేరుతో ప్రజలను జగన్ భయాందోళనలకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. భవిష్యత్తు కూటమిదేనని జోస్యం చెప్పారు. ఈ ఎన్నికల్లో ఆలోచించి ఓటువేయాలని

## జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ నయ వంచన

**- విశాఖలో ధ్వజమెత్తిన బాలకృష్ణ**



విశాఖపట్నం: జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను సీఎం జగన్ నయవంచనకు గురిచేశారని టీడీపీ అగ్రనాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. విశాఖ నగరంల కంచరపాలెంలో స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి గణబాబు, ఉత్తర నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉత్తరాంధ్ర గడ్డమీద అడుగుపెడితే చాలు పౌరుషం వస్తుందన్నారు. సిద్ధం.. సిద్ధం అంటున్నావ్.. దేనికి సిద్ధం అని జగన్‌ను బాలకృష్ణ నిలదీశారు. తల్లిని, చెల్లిని బయటికి గెంటేసావ్.. బాబాయి చంపిన వాడిని వదిలేసావు.. నీ చెల్లికి సమాధానం చెప్పడానికి నువ్వు సిద్ధమా? జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేసి వారిని గంజాయి, డ్రగ్స్‌కి బానిసలు చేసావ్.. వారికి సమాధానం చెప్పడానికి సిద్ధమా? మూడు రాజధానుల పేరుతో అమరావతి రైతులను నాశనం చేశావు.. వారికి సమాధానం చెప్పడానికి సిద్ధమా? పోలవరాన్ని గోదావరిలో కలిపేసినందుకు సిద్ధమా? పెంచిన పన్నులు తగ్గించేందుకు సిద్ధమా? కల్తీ మద్యంతో వేలాది మహిళల తాళిబొట్లు తెంచావు.. వారికి సమాధానం చెప్పడానికి సిద్ధమా అని బాలకృష్ణ ప్రశ్నించారు. పది రూపాయలు ఇచ్చి, మద్యం పదింతలు రేటు పెంచి అమ్ముతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాస్తులు తాకట్టు పెట్టిన ఘనత జగన్‌దని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకు జీతాలు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై జాగ్రత్తగా ఉండాలని ప్రజలను హెచ్చరించారు. ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మలేమిటని ప్రశ్నించారు. అరాచకం కావాలా.. సమర్థమైన పాలన కావాలా.. నిర్ణయించుకోవాలని సూచించారు. విధ్వంస రాక్షసుడిని ఎదురుకోవడానికి అందరూ కలిసి కూటమిగా ఏర్పడ్డామని బాలకృష్ణ పేర్కొన్నారు. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు ఇచ్చారు.

## టూకీగా..

### ఓటెయ్యకపోతే అంతుచూస్తా

**- ఉరవకొండ వైసీపీ అభ్యర్థి బెదిరింపులు**

అనంతపురం: ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థులు రెచ్చిపోతున్నారు. వైసీపీకి ఓటెయ్యకపోతే అంతుచూస్తామని బెదిరిస్తున్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ వైసీపీ అభ్యర్థి వై విశ్వేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలో హింసను ప్రేరేపించేలా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో తీవ్రస్థాయిలో బెదిరింపులకు దిగారు. నియోజకవర్గంలో ప్రచారం సందర్భంగా ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేలా బెదిరించారు. ఎన్నికల్లో ఓట్లు వేసి వైసీపీని గెలిపించకపోతే అంతు చూస్తా అంటూ హెచ్చరించారు. ఎన్నికలు అయిపోగానే ఒక్కొక్క నా కొడుకు అంతు చేస్తా అంటూ హెచ్చరించారు. మీడియా సమావేశాల్లోనూ విలేకరులను దుర్భాషలాడటం విశ్వేశ్వర్‌రెడ్డికి అలవాటుగా మారింది. ఓటమి భయంతో దుర్భాషలాడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని టీడీపీ నేతలు మండిపడుతున్నారు.

### రోజాకు భారీ షాక్

**- నగరిలో పలువురు నేతలు వైసీపీకి రాజీనామా**
**- టీడీపీలో చేరతామని వెల్లడి**

తిరుపతి: చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో ఎన్నికల ముందు మంత్రి రోజాకు భారీ షాక్ తగిలింది. కొంతకాలంగా వైసీపీ కీలక నేతలు రోజా వ్యవహారశైలిని తప్పుబడుతున్నారు. ఆమె వైఖరి నచ్చక పలువురు నేతలు వైసీపీకి రాజీనామా చేస్తున్న విషయం తెలిసిందే. ఇదే కోవలో రోజా తీరుపై ఆగ్రహంతో నగరిలోని 5 మండలాల వైసీపీ నేతలు శుక్రవారం రాజీనామాలు చేశారు. ఈ నేతలంతా తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు సమాచారం. నగరికి చెందిన వైసీపీ కీలక నేతలు శ్రీశైలం బోర్డు చైర్మన్, వైసీపీ సీనియర్ నేత రెడ్డివారి చక్రపాణి రెడ్డి, లక్ష్మీపతిరాజు, వడమాలపేట జడ్పీటీసీ మురళీ రెడ్డి తదితర కీలక నేతలు ఆ పార్టీకి రాజీనామా చేశారు. రోజా పెట్టిన కష్టాలు, అవమానాలను భరించలేక ఇద్దరు ఎంపీటీసీలు రెడ్డివారి భాస్కర్‌రెడ్డి, విజయ, ఆరుగురు సర్పంచులు తులసిరెడ్డి, గోపి, ప్రభాకర్, సంపూర్ణ, జయమ్మ, మనోహర్ నాయుడు కూడా వైసీపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఇంకా ఎంతో మంది పార్టీకి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైసీపీని వీడే నేతలంతా ఆదివారం ఒక కార్యక్రమం నిర్వహించి భవిష్యత్తు ప్రకటన చేస్తామని తెలిపారు. నగరి చంద్రముఖిగా నియోజకవర్గాన్ని రోజా ఆవహించిందని విమర్శించారు. నగరి ప్రజల ఆస్తులకు రక్షణ కోసం రోజాను తరిమి కొట్టడానికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వివరించారు.

### వైసీపీకి ఎంపీపీ రాజీనామా

**- 60 కుటుంబాలతో టీడీపీలో చేరిక**

మైలవరం: ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో అధికార వైసీపీకి ఎన్నికల ముందు ఎదురుదెబ్బ తగిలింది. రెడ్డిగూడెం ఎంపీపీ పార్టీని వీడి టీడీపీలో చేరారు. ఎంపీపీతో పాటు రెడ్డిగూడెం మండలం నుంచి 60 కుటుంబాలకు పైగా ప్రజలు టీడీపీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రెడ్డిగూడెం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షురాలు రామినేని దేవీప్రావీణ్య వైసీపీకి గుడ్‌బై చెప్పేసి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం మైలవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆమెకు పసుపు కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఎంపీపీతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. రెడ్డిగూడెం మండలానికి చెందిన వైసీపీ సీనియర్ నేతలు రామినేనిని బుజ్జి, రామినేని వెంకటేశ్వరరావు, బొల్లారెడ్డి అంజి రెడ్డి, అకుల సుబ్రహ్మణ్యం, బలుసు శ్రీను, కూరేళ్ళ మాధవాచారి, జల్లి సుబ్బారావు, పొన్నూరు సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, కందుల రామారావు, వీరితోపాటు దాదాపు 60 మంది కుటుంబాలకు పైగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.

# వైసీపీ కార్యకర్తల్లా ఇద్దరు డీఎస్పీలు

**చర్యలు తీసుకోవాలని సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు**

- నెల్లూరు రూరల్, రాజమండ్రి సిటీ డీఎస్పీలు వీరాంజనేయ రెడ్డి, విజయ్‌పాల్‌ను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి
- ఓటర్ స్లిప్‌లపై ఆర్వోలకు సరైన మార్గదర్శకాలు ఇవ్వాలి
- పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో ఇబ్బందులు తొలగించాలి
- మహారాష్ట్రలో ఎన్నికల విధుల్లో ఉన్న 900 మందికి ఓటేసే అవకాశం ఇవ్వాలి



అమరావతి(చైతన్యరథం): అధికార వైసీపీకి కార్యకర్తల్లా పనిచేస్తున్న నెల్లూరు రూరల్, రాజమండ్రి సిటీ డీఎస్పీలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) ముకేష్‌కుమార్ మీనాకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. వీరిద్దరినీ ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని కోరారు. ఓటరు స్లిప్‌ల పంపిణీ విషయంలో రిటర్నింగ్ అధికారులకు సరైన మార్గదర్శకాలు ఇవ్వాలని సీఈఓను వర్ల రామయ్య కోరారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియసరైన రీతిలో జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య అభ్యర్థించారు. మహారాష్ట్రలో ఎన్నికల ఎన్నికల విధుల్లో ఉన్న మన రాష్ట్ర ప్రత్యేక దళాలకు చెందిన 900మంది ఓటు హక్కు వినియోగించు కునేలా చూడాలని వర్ల కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడారు.

#### వైసీపీ కార్యకర్తలా నెల్లూరు రూరల్ డీఎస్పీ

నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి వైసీపీ కార్యకర్తలా పని చేస్తున్నారు. సీఎంవోలో ఓఎస్డీగా పని చేస్తున్న నీలకంఠరెడ్డికి బంధువు కావడంతో విధులను మరిచిపై అధికారులను కూడా లెక్క చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశంపార్టీ,చంద్రబాబు అంటే అతనికి ఏహ్య భావం. వైసీపీ అభ్యర్థులకు లబ్ధి చేకూర్చాలని తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను అడుగడుగునా అడ్డుకుంటున్నారు. వైసీపీ జెండాలు పట్టుకొని ప్రచారాలు చేసుకుంటున్నా ప్రశ్నించకుండా తెలుగుదేశంపార్టీ జెండా పట్టుకుని ఎవరైనా కనపడితే ఆ జెండా ఎక్కడ కొన్నారు, బిల్లు చూపించదని కార్యకర్తలను వేధిస్తున్నారు. నెల్లూరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారాయణ ఎలా గెలుస్తాడో చూస్తానంటూ బహిరంగంగా ఛాలెంజ్‌లు చేస్తున్నారు. ఇతని అరాచకాలపై గతంలో కూడా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదు. దీంతో మరోసారి ఫిర్యాదు చేశాం. నెల్లూరు రూరల్‌లో వీరాంజనేయ రెడ్డి డీఎస్పీగా ఉంటే ఎన్నికలు ప్రశాంతంగా జరగవు.ఆయనను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఈసీకి ఫిర్యాదు చేశామని వర్ల తెలిపారు.

#### వైసీపీ కోసమే పనిచేస్తున్న డీఎస్పీ

ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పనిచేస్తాడనే ఉద్దేశంతోనే రాజమండ్రి సిటీ డీఎస్పీగా విజయ్‌పాల్‌ను ప్రభుత్వ పెద్దలు నియమించారు. విజయ్‌పాల్ అందుకు కృతజ్ఞతగా వైసీపీ కోసం మాత్రమే పని చేస్తూ అడుగడుగునా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారు. అక్రమ కేసులు పెట్టి బైండోవర్‌లంటూ టీడీపీలో చురుగ్గా ఉండే నాయకులను ఇబ్బంది పెడుతున్నారు. టీడీపీ తరఫున ఏజెంట్లుగా కూర్చోకుండా క్రిమినల్ కేసులు బనా యిస్తానని స్థానిక నాయకులను బెదిరిస్తున్నారు. ఇంత దారుణంగా వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్న డీఎస్పీ విజయ్‌పాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వర్ల డిమాండ్ చేశారు.

#### ఆర్వోలకు సరైన మార్గదర్శకాలు ఇవ్వాలి....

ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ తేదీకి ముందు ఇంటింటికి వెళ్ళి ఓటర్ స్లిప్‌లను ఇస్తారు. ఒక వేళ ఓటరు ఇంట్లో అందుబాటులో లేకపోతే ఇంట్లోని కుటుంబసభ్యులకు ఓటరు స్లిప్‌ను ఇచ్చి వెళ్తారు. కానీ నేడు ఓటరు అందుబాటులో లేకపోతే ఇంట్లో ఉన్నవారికి ఇవ్వకుండా వెనక్కి వెళ్ళిపోతున్నారు. ఓటరు స్లిప్ లేని ఓటరు పోలింగ్‌కు వచ్చేటప్పుడు తప్పకుండా రెండు ఐడీ ప్రూఫ్‌లను తీసుకురావాలని చెబుతున్నారు. ఇటువంటి నిబంధన ఎన్నికల నియమావళిలో అసలు లేదు. ఇలా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా కొంతమంది ఆర్వోలు ప్రవర్తిస్తున్నారు. దీనిపై ఆర్వోలకు సరైన మార్గదర్శకాలు ఇవ్వాలని సీఈఓను కోరినట్లు వర్ల తెలిపారు.

#### పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో ఇబ్బందులు తొలగించాలి

పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో ఇప్పటివరకు ఒక స్పష్టత రాలేదు. పనిచేసే చోటనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. కానీ కొంత మంది ఆర్వోలు దీనిని పట్టించుకోవడం లేదు. సొంత నియోజకవర్గంలో కాకుండా ఇతర నియోజకవర్గాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పని చేసే చోటే పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించకుండా వారి సొంత నియోజకవర్గాలకు వెళ్ళి ఓటు వేసుకోవాలని కొంతమంది ఆర్వోలు చెబుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సరైన రీతిలో జరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ఒకటి రెండు రోజులు నమోదు కార్యక్రమాన్ని పొడిగించాలని ఈసీకి విజ్ఞప్తి చేశామని వర్ల చెప్పారు.

#### 900 మందికి ఓటు వేసే అవకాశం కల్పించాలి...

ఓటు అనేది ప్రతీ భారతీయ పౌరుడి హక్కు. మన రాష్ట్రానికి చెందిన ప్రత్యేక సాయుధ దళాలు (సుమారు 900 మంది) మహారాష్ట్రలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా వాళ్ళు ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని గతంలోనే ఈసీని మేము కోరాం. కానీ ఇప్పటివరకు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పలేదు. ఏదోక విధంగా వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఈసీని కోరామని వర్ల తెలిపారు.

#### ఎన్డీఏను గెలిపించాలి

అవినీతి సొమ్మును ఖర్చు పెట్టి వ్యవస్థలను మ్యానేజ్ చేయాలనుకోవడం సరైనది కాదు. ల్యాండ్, శాండ్, మైన్, వైను ద్వారా దోచుకున్న డబ్బును అధికారం నిలబెట్టుకోవడం కోసం ఖర్చు చేస్తున్నారు. ఇటువంటి అవినీతిపరుల పట్ల జాగ్రత్త వహించి, రాష్ట్రాభివృద్ధి కోసం పని చేసే ఎన్డీఏ అభ్యర్థులకు ఓటు వేయాలని రాష్ట్ర ప్రజలకు వర్ల విజ్ఞప్తి చేశారు.

## నేడు నారా రోహిత్ ప్రచారం



అమరావతి(చైతన్యరథం): సినీ హీరో నారా రోహిత్ శనివారం టీడీపీ తరఫున శ్రీకాకుళం జిల్లా పలాస, అనకాపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. బహిరంగ సభ తో పాటు రోడ్ షోలో పాల్గొంటారు.

### వైసీపీకి తాడికొండ జడ్పీటీసీ రాజీనామా

గుంటూరు: అధికార వైసీపీకి గుంటూరు జిల్లాలో పలువురు నేతలు రాజీనామా చేస్తున్నారు. ఇటీవల జెడ్పీచైర్‌పర్సన్ క్రిస్టినా రాజీనాయా చేయగా, రెండురోజుల క్రితం పెదకూరపాడు ఎంపీపీ రాజీనామా చేశారు. తాజాగా శుక్రవారం తాడికొండలో తాడికొండ జడ్పీటీసీ జ్యోతి, ఆమె భర్త వీర్లంకయ్య వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఇద్దరినీ తాడికొండ టీడీపీ అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో అవమానాలు భరించలేకే టీడీపీలో చేరామని జడ్పీటీసి జ్యోతి చెప్పారు. వైసీపీ నేతల మట్టి తవ్వకాలు అడ్డుకుంటే దాడి చేశారని వీర్లంకయ్య అన్నారు. పార్టీ పెద్దలకు చెప్పినా, పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు.

## 6, 8 తేదీల్లో ప్రధాని రాష్ట్ర పర్యటన



విజయవాడ:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటన ఖరారైంది. రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 6, 8 తేదీల్లో నాలుగు చోట్ల ప్రధాని పర్యటన ఉంటుందని కూటమి నేతలు తెలిపారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్,టీడీపీ ఎమ్మెల్సీ పి.అశోక్ బాబు, జనసేన అధికార ప్రతినిధి గౌతం మాట్లాడారు. 6వ తేదీ ఉదయం రాజమహేంద్రవరం, సాయంత్రం అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని కశింకోట మండలం ఊగినిపాలెం వద్ద, 8వ తేదీ ఉదయం రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని పీలేరు మండలం కలికిరి వద్ద బహిరంగసభలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని పాల్గొంటారని తెలిపారు. 8వ తేదీ సాయంత్రం 5గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం నుంచి బెంజి సర్కిల్ వరకు రోడ్‌షోలో ప్రధాని పాల్గొంటారని వివరించారు.

చైతన్యరథం



# హలో ఏపీ... బై బై జగన్









# పింఛన్ల పాపం నీదే కదా జగన్‌రెడ్డి

- అవ్వాతాతల మరణాలకు సమాధానం చెప్పగలవా?
- ఇబ్బందుల్లేకుండా పంపిణీ చేయాలన్న ఈసీ ఆదేశాలకు లెక్కలేదా?
- బ్యాంకుల చుట్టూ తిప్పడం పైశాచిక క్రీడ కాదా?
- ఇంటి దగ్గరే ఇవ్వాలన్న చంద్రబాబు డిమాండ్‌ను ఎందుకు పట్టించుకోలేదు?
- ఒక్కో సచివాలయ ఉద్యోగి 40 మందికి ఇంటివద్దే పింఛన్ ఇవ్వొచ్చు కదా?

అమరావతి,చైతన్యరథం: ఒక సైకో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటే...తన రాజకీయ ప్రయోజనాల కోసం ఎంత స్థాయికైనా దిగజారగలడు అనే దానికి ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ తీరును గమనిస్తే అర్థమౌతోంది. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు మానవత్వాన్ని కూడా మరిచి, కనీసం మనిషిననే ఇంగిత జ్ఞానాన్ని కూడా వదలేసుకొని పండుటాకులను... 70,80 ఏళ్లు పైబడ్డ ముసలి వాళ్లను భగభగ మండే ఎండల్లో బ్యాంకుల చుట్టూ తిప్పుతున్న జగన్‌రెడ్డిని, అతనికి వంతపాడుతున్న సీఎస్‌ను ఏమనాలి? జగన్‌రెడ్డి ఆడుతున్న ఈ రాజకీయ పైశాచిక క్రీడలో రెండో దఫా పింఛన్ల పంపిణీలో ఇప్పటికే ఆరుగురు పండుటాకులు రాలిపోయారు. ఇంకా ఎంతమందిని బలి తీసుకుంటాడో అనేది భయమేస్తోంది. కానీ శనివారం నాడు కనిగిరిలో జరిగిన ఎన్నికల సభలో పింఛన్ల పంపిణీ సక్రమంగా సాగకపోవడానికి చంద్రబాబే కారణమని నిందించాడు.

పింఛన్‌దారులకు ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా పెన్షన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. రాష్ట్రంలోని సచివాలయాల ఉద్యోగులు, రెవిన్యూ సిబ్బందిని ఉపయోగించి ఇంటింటికెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులే లక్షన్నర మంది ఉన్నారని, ఒక్కొక్కరు 40మందికి చొప్పున రెండు మూడు రోజుల్లో ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయవచ్చునని చెప్పారు. కానీ జగన్‌రెడ్డి మాత్రం చంద్రబాబునే వలంటీర్లను పింఛన్ల పంపిణీకి దూరం చేశారంటూ ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశాడు. వాస్తవానికి వాలంటీర్లను ప్రభుత్వ విధుల నుండి దూరంగా పెట్టడానికి చంద్రబాబుకు సంబంధం లేదు. ఫోరం ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఆ నిర్ణయం తీసుకుంది. కానీ జగన్‌రెడ్డి మాత్రం ఆ విషయంలో చంద్రబాబును నిందించి పెన్షన్ల పంపిణీని సంక్లిష్టం చేసి అవ్వతాతలను ఇబ్బంది పెట్టాడు. గత నెలలోనే ఫించన్ల పంపిణీ సక్రమంగా చేయలేదు. మొదటి అందరూ సచివాలయాలకు వచ్చి తీసుకోవాల్సిందే అన్నారు. ఆ తర్వాత ఈసీ ఆదేశాల మేరకు అనారోగ్య సమస్యలతో ఉన్నవారు, వికలాంగులకు ఇంటివద్దకు వచ్చి ఇస్తామని, మిగిలిన వాళ్లు సచివాయాలకు రావాలని చెప్పారు. మండుటెండల్లో ఇంటికి దగ్గరా ఉన్న సచివాలయాలకే వృద్దులు రాలేకపోయారు. ఎండ వేడిమి అధికంగా ఉండడంతో గత నెలలో 32 మంది వృద్ధులు చనిపోయారు. అయినప్పటికీ జగన్‌రెడ్డి గానీ, ఆయన ఆడమన్నట్లు ఆడుతున్న సిఎస్‌కు గానీ కొంచెం కూడా పశ్చాతాపం కలగలేదు. వారికి ఎంతసేపటికీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే దురాశే కనిపిస్తోంది. పింఛన్ల పంపిణీ ప్రక్రియను క్లిష్టతరం చేసి పండుటాకులను ఇబ్బంది పెట్టి, ఆ పాపాన్నంతా చంద్రబాబుకు అంటగట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. మొదటి నెలలో వారి పాచికలు పెద్దగా పారలేదు. వృద్దులు కొంత మేరకు ఇబ్బంది పడ్డప్పటికీ...అందుకు కారణం ప్రభుత్వ యంత్రాంగమనే వారు భావించారు. జగన్‌రెడ్డి తన ఎన్నికల స్వార్థం కోసమే ఇదంతా చేశాడని అర్థం చేసుకున్నారు. దీంతో తమలో తామే ఉడికిపోయిన జగన్‌రెడ్డి బృందం రెండో నెలకు వచ్చేసరికి మరింత క్రూరత్వానికి ఒడిగట్టారు. సచివాలయాల వద్ద కాకుండా బ్యాంకుల్లో డబ్బులు వేశాం... అక్కడికి వెళ్లి తెచ్చుకోవాలని అన్నారు. మొత్తం 65 లక్షల మంది పింఛన్‌దారులు ఉంటే 48 లక్షల మందికి బ్యాంకుల్లో డిపాజిట్ చేశారు.

దీంతో అవ్వాతాతల పరిస్థితి మొదటి నెలతో పోల్చుకుంటే పెనంలో నుండి పొయ్యిలో పడిన చందంగా తయారైంది. ఇంటికి కాస్త దగ్గరగా ఉన్న సచివాలయానికి వెళ్లడమే భారమైతే...ఆ భారాన్ని మరింత పెంచి మండల కేంద్రంలో ఉన్న బ్యాంకుకు వెళ్లి పింఛన్ తీసుకోవాల్సిన పరిస్థితి కల్పించారు. ప్రస్తుతం వడగాలులు వీపరీతంగా వీస్తున్నాయి. సూర్యుడు భగభగమని మండుతున్నాడు. యువకులే పగలు ఇళ్లు దాటలేని పరిస్థితుల్లో ఉన్నారు. అలాంటిది పండుటాకులను జగన్‌రెడ్డి, అతనికి వంతపాడే సీఎస్ జవహర్‌రెడ్డి కలిసి బ్యాంకుల చుట్టు తిప్పారు. బ్యాంకుల వద్దకు వెళ్లడానికి, క్యూలో నిలబడి పెన్షన్ తీసుకోవడానికి నానాయాతలు వృద్ధులు అనుభవించారు. బ్యాంకుల నిబంధనలు కారణంగా ఒకటికి నాలుగు సార్లు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ వారిడిగిన డాక్యుమెంట్లు తీసుకొచ్చి ఇవ్వాల్సి రావడంతో నరకయాతన అనుభవించారు. ఈ రకంగా అవ్వతాతలు కష్టపడాలని, దీంతో వారిలో కోపం రగిలి, అది చంద్రబాబు పైకి మళ్లాలనేది జగన్‌రెడ్డి కుట్ర. ఇందుకోసం పండుటాకుల ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారు. ఈ పాపం అంతా జగన్‌రెడ్డిదే.

జగన్‌రెడ్డి ఏ రాజకీయ లబ్ధి ఆశించి పండుటాకుల ప్రాణాలను తీశాడో...ఆ రాజకీయ లబ్ధి మాత్రం అతనికి దక్కడం లేదు. అవ్వాతాతలు తమను ఇబ్బందులు పాలు చేస్తున్నదని జగన్‌రెడ్డి బృందమేనని భావిస్తున్నారు. గత నెల మాదిరి సచివాలయాల వద్ద ఇవ్వకుండా బ్యాంకుల్లో డిపాజిట్ చేయడమనే మర్మం వెనుక తమను ఇబ్బంది పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనే పన్నాగం ఉందని అర్థం చేసుకున్నారు. దీనికి తోడు చంద్రబాబు, టీడీపీ నేతలు గత వారం రోజుల నుండే పింఛన్ల పంపిణీపై ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘాన్ని, సీఎస్‌ను హెచ్చరిస్తూ వస్తున్నారు. ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో వచ్చిన వెంటనే నెలకు నాలుగు వేల పింఛన్‌ను ఇంటికి తీసుకొచ్చి ఇస్తామని హామీనిచ్చారు. వాలంటీర్లు లేనప్పటికీ ఇంటింటికి పింఛన్ ఇవ్వడం సాధ్యమేననే అంశాన్ని చెప్పగలిగారు. వీటిన్నింటినీ కూడా పెన్షన్‌దారులు గమనిస్తూ ఉన్నారు. తమ కష్టాలకు జగన్‌రెడ్డినే కారణమని వారు నమ్ముతున్నారు. అవ్వాతాతల ఉసురు పోసుకున్నందుకు ఈనెల 13వ తేదీన జగన్‌రెడ్డి మూల్యం చెల్లించుకోనున్నారు.

# జగన్ పాలనలో ఎడారిగా రాష్ట్రం

## రివర్స్ టెండర్లతో సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని మండిపడ్డ కూటమి నేతలు

- ఉద్దేశపూర్వకంగా పోలవరాన్ని గోదాట్లో ముంచేశారు
- చేతకానితనంతో సాగునీటి ప్రాజెక్టులను ఎండగట్టారు
- టీడీపీ పాలనలో 90% పూర్తైన ప్రాజెక్టులునూ పూర్తి చేయలేకపోయారు
- జలయజ్ఞం పేరుతో రూ. 20 వేల కోట్లు కొల్లగొట్టారు






*అమరావతి (చైతన్యరథం): సాగునీటి ప్రాజెక్టులను ఎండగట్టి.. పోలవరాన్ని నట్టేట ముంచి రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి ఎడారిగా మార్చారని ఎన్డీఏ కూటమి నేతలు మండిపడ్డారు. రివర్స్ టెండర్ల పేరుతో జలయజ్ఞాన్ని ధనార్జన యజ్ఞంగా మార్చుకుని జగన్ రూ. 20 వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టారని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఎన్డీఏ నేతలు మీడియాతో మాట్లాడారు.*

### ప్రాజెక్టులు సర్వనాశనం

టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రివర్స్ టెండర్ డ్రామాలతో సాగునీటి ప్రాజెక్టులను జగన్ నిర్వీర్యం చేశాడని ధ్వజమెత్తారు. ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదు. జలయజ్ఞం పేరుతో సాగునీటి ప్రాజెక్టులను ఉద్ధరిస్తానని కలబొల్లి కబుర్లు చెప్పి గాలికి వదిలేశాడు. నీరు -ప్రగతి, నీరు- చెట్టు, ప్రాజెక్టులు, చెరువులు, నదుల అనుసంధానంపై ఏ రోజూ జగన్ రెడ్డి మాట్లడలేదు. నెల్లూరు సంగం బ్యారెజ్ 90% పనులు టీడీపీ పాలనలో పూర్తి అయితే 10% పనులు పూర్తి చేయదానికి జగన్ రెడ్డికి ఐదేళ్లు పట్టింది. వంశధార -నాగావళి అనుసంధానం చెస్తానని కబుర్లు చెప్పి దాన్ని గాలికి వదిలేశాడు. అవుకు టన్నెల్ పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకుంటానని మోసం చేశాడు. నాలుగేళ్ళ పనులు చేయకుండా వదిలేసి, కుప్పంకు నీళ్లిస్తున్నామంటూ బ్రాంచ్ కెనాల్ పై ఉత్తుత్తి గేట్లు పెట్టి, నీళ్ల వదిలి 24 గంటలు కాకుండానే పెట్టిన గేట్లు తీసుకుపోయాడు. జగన్ రెడ్డి కుప్పంలో చేసిన డ్రామాలను రైతులే ఛీ కొదుతున్నారు. నదుల అనుసంధానంతో హంద్రీ నీవా, గాలేరు నగరి, మచ్చుమర్రి, తెలుగుగంగ ప్రాజెక్టులను పూర్తి చేసి టీడీపీ హయాంలో రాయలసీమకు నీరందించాం. జగన్ రెడ్డి పక్క రాష్ట్రంతో కుమ్మక్కై రాయలసీమకు అందాల్సిన నీరు రాకుండా చేశాడు. జగన్ రెడ్డికి రాయలసీమపై ప్రేమ లేదు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకోసం టీడీపీ ప్రభుత్వం రూ. 12,441 కోట్లు ఖర్చు పెడితే... వైసీపీ ఖర్చు పెట్టింది రూ. 2 వేల కోట్లు మాత్రమే. హంద్రీనీవాకు రూ. 4,182 కోట్లు టీడీపీ ఐదేళ్లలో ఖర్చు పెడితే జగన్ రెడ్డి ఖర్చు పెట్టింది రూ. 515 కోట్లు మాత్రమే. గండికోటలో నీరు ఉన్నా కొత్త ఆయకట్టుకు ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదు. జగన్ రెడ్డి మాత్రం గండికోట నిర్వాసితులకు కట్టాల్సిన డబ్బులు కట్టకుండా పోలీసులతో దాడులు చేయించాడు. పులివెందులను ఉద్ధరించానని చెబుతున్న జగన్ పులివెందుల రైతుల కోసం చేసింది ఏమీ లేదు. టీడీపీ హయాంలో అవుకుటన్నెల్ ను పూర్తి చేసి సాగునీరు అందించి రైతులను ఆదుకున్నాం. గాలేరు నగరి సుజల స్రవంతికి టీడీపీ రూ. 2,394 కోట్లు ఖర్చు పెడితే జగన్ రెడ్డి ప్రభుత్వం కేవలం రూ. 759 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. రాయలసీమలో అన్ని ప్రాజెక్టులను టీడీపీ పరిగెత్తిస్తే వైసీపీ పనులు పక్కన పెట్టి దోపిడీకి పాల్పడింది. రూ. 2,144 కోట్లను పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ కంపెనీలకు దోచిపెట్టాడు తప్పించి, రాయలసీమ ప్రాజెక్టుల కోసం జగన్ చేసిందేమీ లేదని దేవినేని విమర్శించారు.

### రివర్స్ టెండర్ల పేరుతో దోచుకున్నారు

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను జగన్ గాలికొదిలేశారు. పోలవరం ఎడమ కాలువలో ఒక్క తట్ట మట్టి తీయలేదు. పురుషోత్తపట్నం పథకం రైతులను నట్టేట ముంచాడు. మహేంద్రతనయ ప్రాజెక్టును పట్టించుకోలేదు. వంశధారను నాశనం చేశాడని దేవినేని దుయ్యబట్టారు. టీడీపీ పాలనలో 23 ప్రాజెక్టులను పూర్తి చేసి, 32 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించి 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చాం. జగన్ రెడ్డి ఇరిగేషన్‌కు కేటాయించిన రూ.32 వేల కోట్లు దేనికి ఖర్చు పెట్టాడో తెలియదు. టీడీపీ పాలనలో 4,735 చెరువులను అనుసంధానం చేశాం. 93,300ల చెక్ డ్యామ్ లు కట్టాం. 27,866 ఊట చెరువులు, 8.4 లక్షల పంట కుంటలు ఇలా ఎన్నో చర్యలు చేపట్టి రైతాంగం మేలు కోసం టీడీపీ కృషి చేసింది. జగన్ పాలనలో ఒక్క చెక్‌డ్యామ్ కూడా కట్టలేదు. ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులకు టీడీపీ రూ. 1,531 కోట్లను ఖర్చు పెడితే వైసీపీ ఖర్చు పెట్టింది. రూ. 453 కోట్లు మాత్రమే. చంద్రబాబు పట్టుదలతో పూర్తి చేసి తోటపల్లి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. వంశధారకు రూ. 875 కోట్లు టీడీపీ ఖర్చు పెడితే వైసీపీ ఖర్చు పెట్టింది రూ. 375 కోట్లు మాత్రమే. ప్రాజెక్టులను గాలికొదిలేసి రూ. 24,827 కోట్ల మేర అంచనాలు పెంచుకుని దోచుకున్నారే కాని ప్రాజెక్టులను పూర్తి చేయలేదని దేవినేని ధ్వజమెత్తారు.

### జగన్ చేతకానితనం వల్లే..

ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి జలదీక్షలు చేసి దొంగ డ్రామాలు ఆడిన జగన్, ముఖ్యమంత్రి అయ్యాక ఆ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై రాష్ట్ర ప్రజలను మోసం చేశాడు. పక్క రాష్ట్రాల్లో అడ్డగోలుగా ప్రాజెక్టులు కడుతున్నా... అంతమంది ఎంపీలను పెట్టుకుని జగన్ రెడ్డి అపలేకపోయాడు. జగన్ కు సొంత కేసులపై ఉన్న శ్రద్ధ సాగునీటి ప్రాజెక్టుల మీద పక్క రాష్ట్రాలతో ఉన్న వివాదాల పరిష్కారంపై లేదు. జగన్ చేతగానితనంతో రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లలేదు. జగన్ రెడ్డి సొంత జిల్లాలో జే గ్యాంగ్ ఇసుక దందాలతో అన్నమయ్య డ్యాము కొట్టుకుపోయి 39 మంది చనిపోయారు. అయినా ఇంతవరకు వారికి ఎటువంటి సాయం చేయలేదు. ఆ డ్యామును పట్టించుకోలేదు. పులిచింతల డ్యామ్ గేట్లు కొట్టుకు పోతే నాలుగేళ్ల గేట్లు పెట్టలేదు. బహుళార్థక సాధక ప్రాజెక్ట్ పోలవరంను గోదాట్లో ముంచారు. 2020లో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టును గాలికొదిలేశారు. నిర్వాసితులను మోసగించారు. పోలవరం పూర్తయి ఉంటే శ్రీకాకుళం వరకు నీరు వెళ్లేవి. విద్యుత్ ఉత్పత్తి జరిగేది. పోలవరం పనులను పరిగెత్తించి టీడీపీ పాలనలో 72% పనులు పూర్తి చేశాం. అప్పట్లోరాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ జరిగిన పనులను చూసి నాడు మెచ్చుకున్నారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిదులను కూడా వైసీపీ పక్కదారి పట్టించింది. ఉద్దేశ పూర్వకంగా గోదావరి వరదను పోలవరం డయాఫ్రమ్ వాల్ పైకి మళ్లించి దాన్ని దెబ్బతీశారు. పోలవరం డ్యామ్ ఎప్పుడు పూర్తవుతుంది అంటే ఇరిగేషన్ మంత్రి చేతులెత్తేశాడు, జగన్ రెడ్డి మౌనంగా ఉండిపోయాడు. పోలవరం డ్యామ్‌ను ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేని దౌర్భాగ్య పరిస్థితిలో వైసీపీ నేతలు ఉన్నారు. దాని గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదు. మళ్లీ టీడీపీపై బురదజల్లే ప్రయత్నం వైసీపీ నేతలు చేయడం సిగ్గుచేటని దేవినేని మండిపడ్డారు.

### పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

ఎక్కడైనా నీళ్లు ఇచ్చి ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. జగన్ రెడ్డి మాత్రం నీళ్లు ఇవ్వకుండా, పనులు పూర్తి కాకుండా, రిజర్వాయర్ పనులు పూర్తి చేయకుండా, కాలువల్లో లైనింగ్ పనులు చేయకుండా, టన్నెల్‌లో ఉన్న వ్యర్థాలను బయటకు తియ్యకుండా వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని గొప్పలు చెప్పకువటున్నారు. ఇంతకంటే విచిత్రం ఎక్కడా ఉండదు. కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. కేంద్ర సహకారంతో పోలవరం పూర్తి చేసి ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేస్తాం. అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకుంటామని దేవినేని చెప్పారు.

### నిలువునా ముంచేశారు: పాకా సత్యనారాయణ

బీజేపీ నాయకుడు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచేశారని విమర్శించారు. ఐదేళ్లలో ధనార్జనే లక్ష్యంగా జగన్ పాలన సాగింది. రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. ఉత్తరాంధ్రలో చిన్న చిన్న ప్రాజెక్టులను కూడా జగన్ రెడ్డి పూర్తి చేయలేకపోయాడు. కొట్టుకుపోయిన గేట్లను కూడా పెట్టలేకపోయాడు. నాడు మంత్రిగా ఉన్న అనిల్‌కుమార్ యాదవ్ 2021 నాటికి పోలవరాన్ని పూర్తి చేస్తామని గొప్పలు చెప్పి మీసం మెలేశాడు. కాని పోలవరాన్ని పట్టించుకోలేదు. రాష్ట్ర జీవనాడిగా ఉన్న పోలవరాన్ని గోదాట్లో ముంచారు. నదుల అనుసంధానాన్ని తుంగలో తొక్కారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రాజెక్టులు, సాగునీటిపై అసలు అవగాహన లేదు. అంచనాలు పెంచుకుని దోచుకోవడం మాత్రమే తెలుసు. జగన్ రెడ్డి పాలనలో ప్రాజెక్టులు కొట్టుకు పోయాయి. జనం ప్రాణాలు పోయాయి. రైతులకు మేలు చేసే ఒక్క మంచి పని కూడా జగన్ చేయలేదు. ఒక్క చెక్‌డ్యామ్ కూడా కట్టలేదు. సముద్రంలో కలుస్తున్న నీటిని నిల్వచేసి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయలేదు. దురుద్దేశంతో ప్రాజెక్టులను నష్టపరిచి ఆ నెపాన్ని ప్రతిపక్షాలపై జగన్ రెడ్డి నెట్టాడు. గడిచిన ఐదేళ్లలో అదనంగా ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదు. భూగర్భజలాలు పెంచే చర్యలు ఒక్కటి చేపట్టలేదు. నీరు-చెట్టు కార్యక్రమాలను పట్టించుకోలేదు. జగన్ రెడ్డికి నీటి వినియోగంపై అసలు అవగాహన లేదు. ఎన్నికల జిమ్మిక్కుల్లో భాగంగా నీరు లేకుండానే ప్రాజెక్టులను ప్రారంభించి రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ రెడ్డికి మళ్లీ అధికారం ఇస్తే రాష్ట్రం పూర్తిగా నాశనం అవుతుంది. కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తవుతాయి. రాష్ట్రం బాగు పడుతుంది. ప్రజలు గమనించి రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల సంక్షేమం కోసం కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని సత్యనారాయణ పిలుపు ఇచ్చారు.

### రాష్ట్రాన్ని ఎడారిగా మార్చారు

జనసేన నాయకులు గౌతమ్ మాట్లాడుతూ..వైసీపీ పాలనలో పనిచేసిన ఇరిగేషన్ మంత్రలకు టీఎంసీ అంటే కూడా తెలియదని విమర్శించారు. ఇలాంటి మంత్రులు ఉండి రాష్ట్రాన్ని ఎదారిగా మార్చారు. జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని వైసీపీ మేనిఫెస్టోలో మరోసారి అబద్ధాలు చెబుతున్నారు. పోలవరం పరిస్థితి ఏంటో నేడు స్కూలుకు వెళ్లే పిల్లలను అడిగినా చెబుతారు. బహుళార్థక ప్రాజెక్ట్ పోలవరాన్ని ఒక బ్యారేజీగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. రివర్స్ టెండర్ల పేరుతో వెలంగొండ ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ.8వేల కోట్లకు పెంచారు. ఖర్చు పెట్టింది 2 వేల కోట్లు అని చెబుతున్నారు. కాని దానికి కరెంట్ బిల్లులు కూడా కట్టలేని పరిస్థితి అక్కడ ఉంది. నాడు కాళేశ్వరం వస్తే ఏపీ ఎడారిగా మారుతుందని డ్రామాలాడారు. జలదీక్షలు చేశారు. మళ్లీ కాళేశ్వరం ప్రారంభోత్సవానికి వెళ్లి టెంకాయలు కొట్టారు. జగన్ పాలనలో ప్రాజెక్టుల్లో మెయిన్‌టెన్స్ లేక గుండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టుల్లో గేట్లు కొట్టుకుపోయాయి. నీరు వృథాగా పోయింది. నాలుగేళ్లలో ఒక్క గేటు పెట్టలేకపోయారు. జగన్ పాలనలో పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. కాని రూ.32 వేల కోట్లు ఖర్చు పెట్టానని బుకాయిస్తున్నారు. ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియదు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాయలసీమలో ఉన్న గాలేరినగరి, హంద్రినీవా రెండోదశ పనులు ముందుకు సాగుతాయి. బాబూజగ్జీవన్ రావ్ సుజల స్రవంతి ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఉత్తరాంధ్ర జిల్లాలకు నీరు ఇస్తాం. ఇండ్రస్టియల్ డెవలప్‌మెంట్ కు నీటిని కేటాయిస్తాం. ఉత్తరాంధ్రలో తాగునీటి సమస్యను తీర్చి ప్రతి ఇంటికి నీరు ఇస్తాం. మేలు చేసేది ఎవరో ప్రజలు గమనించి జగన్ రెడ్డిని ఇంటికి పంపి కూటమిని గెలిపించాలని గౌతమ్ కోరారు.బుకాయిస్తున్నారు. ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియదు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాయలసీమలో ఉన్న గాలేరినగరి, హంద్రినీవా రెండోదశ పనులు ముందుకు సాగుతాయి. బాబూజగ్జీవన్ రావ్ సుజల స్రవంతి ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఉత్తరాంధ్ర జిల్లాలకు నీరు ఇస్తాం. ఇండ్రస్టియల్ డెవలప్‌మెంట్ కు నీటిని కేటాయిస్తాం. ఉత్తరాంధ్రలో తాగునీటి సమస్యను తీర్చి ప్రతి ఇంటికి నీరు ఇస్తాం. మేలు చేసేది ఎవరో ప్రజలు గమనించి జగన్ రెడ్డిని ఇంటికి పంపి కూటమిని గెలిపించాలని గౌతమ్ కోరారు.

# మీ ఇంటి ఆడబిడ్డకు ఇలా జరిగితే ఊరుకుంటావా.. భారతక్కా?

## - సోషల్ మీడియాలో టీడీపీ మహిళా నేతల మార్ఫింగ్ ఫొటోలపై ఆనం ఆగ్రహం

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు
- జోక్యం చేసుకోవాలని సీఈఓను కోరిన టీడీపీ నేతలు
- ఫొటోలు తక్షణం తొలగించాలని వినతి
- ట్విట్టర్ జోకర్ ఆర్జీవీ లెక్కలు తేలుస్తామన్న ఆనం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా జగన్మోహన్‌రెడ్డికి దాసోహమై రోజురోజుకు దిగజారి ప్రవర్తిస్తోందని, ఏపీలో జగన్ పోలీస్ చట్టం మాత్రమే నడుస్తోందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణరెడ్డి వ్యాఖ్యానించారు. టీడీపీలోని నలుగురు మహిళా నేతలకు చెందిన ఫోటోలను మార్ఫింగ్ చేసి (సెమీ న్యూడ్) అసభ్యకరంగా సోషల్ మీడియాలో పిచ్చిపిచ్చి కామెంట్లతో ప్రచారం చేస్తున్నా...పోలీసులు కనీసం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని వారం రోజుల క్రితం ఫిర్యాదు చేసినా ఇంతవరకు పోలీసులు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడం దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో వైసీపీ మూకలు అసభ్యకరంగా మార్ఫింగ్ చేసిన ఫొటోలు పెడుతున్నారని, ఫిర్యాదు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) ముకేష్ కుమార్ మీనాకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణా రెడ్డి, తెలుగుయువత అధికార ప్రతినిధి బందారు వంశీ ఫిర్యాదు చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో సీఈవోను కలిసి తక్షణమే ఎన్నికల కమిషన్ ఈ విషయంపై జోక్యం చేసుకొని మార్ఫింగ్ ఫోటోలను సోషల్ మీడియానుండి తొలగించాలని కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆనం మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దిగజారి ప్రవర్తిస్తోందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు మహిళా నేతల ఫొటోలను అర్ధనగ్నంగా మార్ఫింగ్ చేసి వైసీపీ సోషల్ మీడియా వ్యక్తులు ట్విట్టర్‌లో సర్క్యులేట్ చేస్తున్నారు. రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం ఉదో లేదో అర్థం కావట్లేదు. ఆడబిడ్డలపై అర్ధనగ్న మార్ఫింగ్ ఫొటోలు నాలుగు రోజులుగా సోషల్ మీడియాలో తిప్పుతుంటే పోలీసులు ఏమి చేస్తున్నారు? గతంలో ఆర్కే రోజాను ఏదో అన్నారని వాసిరెడ్డి పద్మ బోరున ఏడ్చేసి అన్ని చిత్రపరిశ్రమలకు చెందిన వారితో మాట్లాడిచ్చారు. నేడు నలుగురు ఆడబిడ్డలపై ఇంత దారుణంగా మార్ఫింగ్ చిత్రాలను వైరల్ చేస్తుంటే మహిళా కమిషన్ ఎక్కడకుపోయింది? ఇటువంటివి వ్యవస్థకు మంచిది కాదు, ఇటువంటి ఘోరాలను అరికట్టాలని, తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా మాకు చెప్పారు. రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం జగన్ రెడ్డికి దాసోహమై పనిచేస్తోందని, ఇటువంటి ఫిర్యాదులు తీసుకోరని మిశ్రాకు మేము చెప్తే.. మీరు ఫిర్యాదు ఇవ్వండి నేను మాట్లాడుతానని మాకు హామీ ఇచ్చారు. ఏలూరు 2టౌన్‌లో మేము ఫిర్యాదు చేస్తే నాలుగు రోజులైనా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. ఆడబిడ్డలను కిరాతకంగా చంపేస్తేనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా? ఆడబిడ్డల కుటుంబాలను ఇంకెంత దిగజారుస్తారు? మీరు మారరా అని పోలీసులను ఆనం ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మీనా కూడా మార్ఫింగ్ చిత్రాలపై చర్యలు తీసుకుని, అటువంటి పనులు చేస్తున్న వారిని గుర్తించి అరెస్ట్ చేయాలని, మార్ఫింగ్ చిత్రాలను డిలీట్ చేయాలని ఏలూరు పోలీసు కమిషనర్‌కు ఆదేశించారు. అయినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. మార్ఫింగ్ చిత్రాలను సోషల్ మీడియాలో తిప్పుతున్న వారిని పట్టుకుని ప్రశ్నించే ధైర్యం కూడా ఏలూరు 2 టౌన్ పోలీసులు చేయడం లేదు. పోలీసు వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థమవుతోందని ఆనం దుయ్యబట్టారు.

### భారతీ రెడ్డికి మనవి..

రాష్ట్రంలో ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించగల ఒకే ఒక వ్యక్తి ముఖ్యమంత్రి సతీమణి వైఎస్ భారతీ రెడ్డి మాత్రమే. ఆమె తన పలుకుబడిని ఉపయోగించి ఆడబిడ్డలపై మార్ఫింగ్ చిత్రాలను సోషల్ మీడియాలో నుంచి తొలగించాలని పోలీసులకు చెప్పాలి. మీ ఇంటి ఆడబిడ్డకు ఇలా జరిగితే ఊరుకుంటావా.. భారతక్కా? మీకు ఆడబిడ్డలున్నారు. నాకు ఆడబిడ్డలున్నారు. మనం మనం రాజకీయాలు చేసుకుందాము కానీ ఆడబిడ్డలపై మార్ఫింగ్ చిత్రాలు సర్క్యులేట్ చేసే నీచ సంస్కృతిని రాజకీయాల్లోకి తీసుకురాకూడదు. వీలైతే ఇటువంటి పనులు చేస్తున్న వారిని కనిపెట్టి శిక్షించాలని పోలీసులకు చెప్పాలని వైఎస్ భారతీరెడ్డిని ఆనం కోరారు.

### ఆర్జీవీ లెక్కలు తేలుస్తాం

తమపై మార్ఫింగ్ చిత్రాలు తయారు చేసి వైసీపీ సోషల్ మీడియా సర్క్యులేట్ చేస్తోందని ఎన్నికల కమిషన్‌కు వారి బాధను తెలుపుకోవడానికి వచ్చి, ఎన్నికల సంఘం భవనం ముందు టీడీపీ ఆడబిడ్డలు ఫోటో దిగారు. దానిని ట్విట్టర్ జోకర్ రాంగోపాల్ వర్మ మార్ఫింగ్ చేసి పోస్ట్ చేశాడు. ఆడబిడ్డల గౌరవానికి సంబంధించిన విషయంపై కూడా రాంగోపాల్ వర్మ నీచ రాజకీయాలు చేస్తున్నాడు. ఆడబిడ్డల ఫోటోలు మార్ఫింగ్ చేస్తున్న వారిని తిట్టాల్సింది పోయి అతడే మార్ఫింగ్‌లు చేస్తున్నాడు. రాంగోపాల్ వర్మ ఏమైనా నీతిమంతుడా. మార్చి నెలలో రాష్ట్ర ఖజానా నుంచి రూ.67,62,712 ఒకసారి, రూ.47,33,898 మరోసారి రాంగోపాల్ వర్మ కంపెనీ ఖాతాలో జమయ్యాయి. న్యూడ్ మోడలింగ్ చేసినందుకు ఈ డబ్బులు ఇచ్చారా? లేదా మోడల్స్‌ను తీసుకొచ్చి రాష్ట్రంలో షో చేసినందుకు డబ్బులు ఇచ్చారా? మరి ఎందుకు జమయ్యాయి అనే దానిపై స్పష్టత ఇవ్వాలి. ఎన్నికల కోడ్ రావడానికి రెండు రోజులు ముందే రాంగోపాల్ వర్మకు ఎందుకు డబ్బులు ఇచ్చారు? మేము కూడా ఫొటోలు మార్ఫింగ్‌లు చేసి పెట్టగలము. కానీ మాకు సంస్కారం, వ్యక్తులపై గౌరవం ఉంది. ఒకవేళ ఎవరైనా చేస్తున్నారని తెలిసినా మా అధినేత చంద్రబాబు నాయుడు ఉపేక్షించరని ఆనం తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే ఈ వ్యవహారాలపై ఎటూ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయిస్తాం. కానీ ఈ లోపు కనీసం మానవీయ కోణంలోనైనా పోలీసులు ఆలోచించి వైరల్ అవుతున్న మార్ఫింగ్ ఫోటోలను టీడీపీ మహిళా నేతల మార్ఫింగ్ ఫోటోలను సోషల్ మీడియా నుంచి తీసేయించాలని ఆనం వెంకటరమణరెడ్డి కోరారు.

# ముస్లిం రిజర్వేషన్లపై జగన్‌కి చిత్తశుద్ధి లేదు

- సుప్రీంలో ఆర్ కృష్ణయ్య వేసిన పిటీషన్ ఎందుకు వెనక్కి తీసుకోలేదు?
- ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ సూటిప్రశ్న
- రిజర్వేషన్లపై వైసీపీ తప్పుడు ప్రచారం
- టీడీపీ హయాంలో సమర్థులైన న్యాయవాదులను పెట్టి చంద్రబాబు కాపాడారు
- పేదరికం, ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనం ప్రాతిపదికనే రిజర్వేషన్లు

అమరావతి (చైతన్యరథం): ముస్లిం రిజర్వేషన్లపై సీఎం జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని టీడీపీ నాయకుడు, ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ విమర్శించారు. ముస్లింలకు మత ప్రాతిపదికన ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది వైసీపీ ఎంపీ ఆర్ క్రిష్ణయ్య కాదా అని జగన్‌ను ఇక్బాల్ ప్రశ్నించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇక్బాల్ మాట్లాడుతూ... ముస్లింలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో కృష్ణయ్యతో జగనే పిటిషన్ వేయించారని ఆరోపించారు. ఈ పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉంది. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు వారిని ఓబీసీలుగా పరిగణించి ఇవ్వలేదు. అవి మతపరమైన రిజర్వేషన్‌లు కూడా కాదు. ముస్లింల సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం ప్రాతిపదికన ప్రజాస్వామ్యయుతంగా వచ్చినవని ఇక్బాల్ వివరించారు.

### ముస్లింలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారు

ముస్లింల్లో అత్యధిక శాతం విద్య, ఉపాధి, ఆరోగ్య, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. వీరంతా దారిద్య్ర రేఖకు దిగవనే ఉన్నారు. అందుకోసమే ముస్లింలకు ఈ రిజర్వేషన్ ఇచ్చారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశం. రాజ్యాంగంలోని ఆర్టికల్, 16 సబ్‌క్లాజ్ 4 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం. ఏ వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారో వారికి కొన్ని వెసులుబాట్లు కల్పించే అవకాశం రాజ్యాంగం ఇచ్చిందని ఇక్బాల్ తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీసీ నాయకుడు ఆర్ కృష్ణయ్య సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ రిజర్వేషన్లు.. ఓబీసీ, బీసీల రిజర్వేషన్లను దెబ్బతీస్తోందని ఆ పిటిషన్‌లో కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ పిటిషన్ వెనుక జగన్ ఉన్నారు. అందుకే ముస్లిం వ్యతిరేకి అయిన ఆర్ కృష్ణయ్యను తెలంగాణ నుంచి తీసుకొచ్చి ఏపీ నుంచి రాజ్యసభ సభ్యత్వం కట్టబెట్టింది జగన్ కాదా అని ఇక్బాల్ ప్రశ్నించారు.

### జగన్ జవాబు చెప్పాలి

జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కృష్ణయ్యకు చెప్పి ముస్లిం రిజర్వేషన్ల రద్దుకు వేసిన పిటిషన్‌ను ఎందుకు ఎత్తివేయించడంలేదు. ముస్లింలకు శాశ్వతంగా రిజర్వేషన్ కల్పించాలని ఎందుకు కోర్టులో వాదనలు వినిపించటం లేదు. దీనికి సీఎం, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు జవాబు చెప్పాలి. ఇవి మతపరమైన రిజర్వేషన్లు కావు, సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం కారణంగా ఇచ్చిన రిజర్వేషన్లని అందరూ గ్రహించాలి. ముస్లింలందరికీ ఈ 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వటంలేదు. కేవలం ముస్లింల్లో వెనుకబడ్డవర్గాలకు మాత్రమే వర్తిస్తాయి. ముస్లింల్లో అభివృద్ధి చెందిన సయ్యద్, మహమ్మద్, పఠాన్‌లకు రిజర్వేషన్లు అమలు చేయటం లేదని ఇక్బాల్ చెప్పారు.

### చంద్రబాబు రూ. 5 కోట్లు కేటాయించారు

చంద్రబాబు పాలనలో నేను మైనార్టీ శాఖ కమిషనర్‌గా, సెక్రటరీగా పనిచేశాను. ఆ సమయంలో చంద్రబాబు ముస్లింల రిజర్వేషన్ల పరిరక్షణ కోసం రూ.5 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించారు. సుప్రీంకోర్టులో ప్రముఖ లాయర్లను పెట్టి వాదనలు వినిపించారు. ముస్లింలంతా టీడీపీకి అండగా ఉన్నారన్న అక్కసుతో రిజర్వేషన్లపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. కొన్ని పార్టీలు.. తాము అధికారంలోకి వస్తే 4 శాతం రిజర్వేషన్ ఎత్తేస్తామని కొన్ని రాష్ట్రాల్లో చెప్పాయి. అవి మనం కొన్ని ఛానళ్లల్లో కూడా చూశాం. వారు చెప్పింది మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తామని. రాష్ట్రంలో అమలవుతున్న ముస్లిం రిజర్వేషన్లు మతపరమైనవి కాదు. సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనంవల్ల ఇచ్చినవని ఇక్బాల్ తెలిపారు.



### చంద్రబాబు కొనసాగిస్తారు

ముస్లింలు అపోహపడాల్సిన పనిలేదు. ముస్లింల రిజర్వేషన్లకు ఎటువంటి ఢోకా ఉండదు. ముస్లిం రిజర్వేషన్లను నాడు కాపాడింది చంద్రబాబే. ఆయనే ఇప్పుడు కూడా రిజర్వేషన్లను కొనసాగిస్తారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ముస్లిం రిజర్వేషన్లకు న్యాయస్థానాల్లో ఉన్న అడ్డంకుల్ని తొలగించి ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి ఈ రిజర్వేషన్లు అమలయ్యేలా చర్యలు తీసుకుంటారని ఇక్బాల్ వివరించారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# ఉరికంబంపై సాగురంగం!

2020 నవంబర్‌లో నివ్వార్ తుపాను విరుచుకుపడింది. నివర్ తుపాను. 17 లక్షల ఎకరాల పంట నాశనం. వదలకుండా వెంటాడిన వర్షాలకు మరో 20 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతింది. మొత్తంగా పదివేల కోట్ల రైతు పెట్టుబడి నీళ్లపాలైంది. అయినా రైతు బెదరలేదు. పంటను వదులుకున్నా చూసి కుంగిపోలేదు. ఈ వైపరీత్యమేదంటూ ప్రకృతికి శాపం పెట్టలేదు. అయినా.. రాష్ట్రానికి అంత మద్దతు పెట్టలేకపోతే.. అనే బాధపడ్డారు! సాగుకు మళ్లీ సాగడానికి సిద్ధపడ్డారు. రైతులేని దశ చూడలేదు ప్రకృతి. మిగ్జాం రూపంలో ముంచేసింది. 20 లక్షల ఎకరాల్లోని పంటని ఊడ్చేసింది. అప్పుడూ ఎదురొడ్డిరు. నాడు -కృష్ణా గోదావరి డెల్టా రైతుల ఆశలపై నీళ్లు. భారీ పంట నష్టం తప్పలేదు. ఈ పరిస్థితి దీర్ఘంగా -సాగుతోంది. ఉత్తరాంధ్రను క్షామం తాకింది. సాగుకి కావల సరైన ఎండలేక పోయాయి. దివ్య సర్కారు రైతు బతుకుని నిలుపుగా మార్చేసింది. ఎప్పుడూ లేని. సీమవ్యవసాయ జిల్లాల్లో ఖరీఫ్ సాగుకు నెల్లూరు రాష్ట్ర పరిస్థితి సగ్గాంధ్ర రైతు పని దారిలో. ఐదేళ్లలో భారీ ప్రకృతి వైపరీత్యాలు రైతు గుండె చిల్లునంతో ఎదుర్కొన్న రైతు -పాలకుడు జగన్ దెబ్బకు మాత్రం చిరునవ్వుతో వణికాడు. సముద్రం వెంటా ముంచేసిన జగను దగాకు తేరుకోలేకపోతున్నారు. 'మేము రైతుని. ఈ రాష్ట్రానికి అన్నంపెట్టే రాజుని' అని ఠీవిగా చెప్పుకోలేని కాలి స్థితికి సగ్గాంధ్ర రైతు చేరడని చెప్పడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు!

అనూహ్యంగా భూమిని నమ్ముకుని నేలలో రైతే -వ్యవసాయం ద్వారా ఆయువుపై ఎదుర్కొన్నది ఈ ఐదేళ్లలోనే. జగను ప్రకటించిన ఉత్పత్తి పథకాలు రాష్ట్ర రైతుకు దన్నుగా నిలవలేదు. సాగుకు సాయం చేయడంలో.. రైతు భరోసాలు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర... [illegible]

[illegible]

## మాటకు మాట

వెల తగ్గిందే. మళ్లీ ప్రమాణ స్వీకారం చేసి ఇంటింటికి పెన్షన్ అందిస్తా: జగన్‌మోహన్ రెడ్డి





[illegible]

# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్

# ప్రజల పాలిట యమపాశం

భూమి దస్తావేజులు ప్రభుత్వ కబంధ హస్తాల్లో ఉంటే.. ఆ భూములకు రక్షణ ఉంటుందా? అన్నదే రాష్ట్రంలో పెద్దఎత్తున జరుగుతోన్న చర్చ. జగన్ సర్కారు తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ -2022లో పొందుపర్చిన నిబంధనల ప్రమాదకరమైనవిగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే -ఎన్నికల సభల్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఈ అంశాన్ని విస్తృత చర్చకు పెడుతుండటంతోపాటు.. అధికారంలోకి రాగానే ప్రమాదకరమైన చట్టం రద్దు దస్త్రంపై తొలి సంతకం చేస్తానని కూడా ప్రకటించారు. దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు.. చట్టంలో బయటకు పొక్కని ప్రమాదకర అంశాలు ఇంకెన్ని ఉన్నాయోనని. ప్రజల ఆస్తులు ప్రమాదంలో పడకుండా చెక్ పెట్టాలంటే -జగన్‌ను ఓడించడం ఒక్కటే మార్గం.

రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత ప్రమాదకరమైనది. ఇది ప్రజల భూములు గుంజుకొనేందుకు తెచ్చిన నల్లచట్టం. ఈ చట్టంతో ప్రజలకు, రైతులకు సంబంధించిన భూములకు రక్షణ లేకుండా చేసే పాపం జగన్‌రెడ్డి ప్రభుత్వానిదే. [illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని తీసుకొచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? రాష్ట్రంలో 90 శాతం భూవివాదాలకు సివిల్ కోర్టులోనే న్యాయస్థానాలు ఈ విషయాన్ని తేల్చి చెప్పాయి కూడా. రెవెన్యూ అధికారుల చేతుల్లో ప్రజల ఆస్తులను పెట్టడం దొంగకు తాళాలివ్వడమే. బాధితులు సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం లేదు. ఇది రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాయడమే. రాష్ట్రస్థాయి అథారిటీ తీర్పుపై నేరుగా హైకోర్టుకే వెళ్లాలి. హైకోర్టుకెళ్లే స్తోమత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలకు, చిన్న సన్నకారు రైతులకు ఉండదు. అప్పుడు భూములకు, హక్కులకు కోల్పోవడం తప్ప వారికి మరో గత్యంతరం ఉండదు. ఇదే అదనుగా ఇష్టారీతిన కార్పొరేట్లు భూములను కాజేసే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే తంతు, ప్రజల హక్కులకు ప్రమాదంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ప్రతిఫలించిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చిన దుర్మార్గపు ప్రభుత్వాన్ని పాతాళంలో పాతరేయాలి.

[illegible]

■

# పవన్ విజయానికి కృషిచేస్తా

- ముద్రగడ కుమార్తె సంచలన ప్రకటన
- తన తండ్రి వైఖరి సరికాదని విమర్శలు
- పవన్‌ను తిట్టించేందుకే ముద్రగడను జగన్ వాడుకుంటున్నారని వ్యాఖ్య



కాకినాడ: మాజీ మంత్రి, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం వ్యవ హరిస్తున్న తీరుపై ఆయన కుమార్తె క్రాంతి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను ఉద్దేశించి ముద్రగడ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కేవలం పవన్‌ను తిట్టించేందుకే సీఎం జగన్ తన తండ్రిని వాడు కుంటున్నారని విమర్శించారు. పిఠా పురంలో పవన్ విజయం కోసం కృషి చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు. పిఠాపురంలో పవన్ గెలిస్తే తన పేరు మార్చుకుంటాననంటూ ఇటీవల ముద్రగడ పద్మనాభం వ్యాఖ్యా నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్రాంతి స్పందించారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను ఓడించేందుకు వైసీపీ నేతలు ఎన్ని చేయాలో అన్నీ చేస్తున్నారు. మా నాన్న బాధాకరమైన ఛాలెంజ్ చేశారు. పవన్‌ను ఓడించి పిఠాపురం నుంచి తన్ని తరిమేయకపోతే ఆయన పేరు పద్మనాభరెడ్డిగా మార్చుకుంటారట. ఈ సవాల్ ఏంటో నాకు అస్సలు అర్థం కాలేదు. ఆ ప్రకటన ఆయన అభిమానులకూ నచ్చలేదు. పిఠాపు రంలో వైసీపీ అభ్యర్థి వంగా గీతను గెలిపించేందుకు కష్టపడొచ్చు. కానీ.. పవన్, ఆయన అభిమానులను కించపరిచేలా విమర్శలు ఉండకూడదు. పవన్‌ను తిట్టించేందుకే మా నాన్నను జగన్ వాడుతున్నారు. ఎన్నికల తర్వాత ఆయనను ఎటూ కాకుండా వదిలేయడం ఖాయం. ఈ విషయంలో మా నాన్నను పూర్తిగా వ్యతిరేకిస్తున్నా.. పవన్ గెలుపుకోసం నా వంతు కృషి చేస్తానని ముద్రగడ కుమార్తె పేర్కొన్నారు.

# నెలకు ఇంతమందిని చంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారా?

- పింఛన్ల పంపిణీ తీరుపై ప్రభుత్వంపై షర్మిల ఆగ్రహం

కడప: వృద్ధులకు పింఛన్ల పంపిణీలో జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రతి నెలా ఇంత మందిని చంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారా అని నిలదీశారు. కడపలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వానికి బానిసలు కావాల్సిన అవసరం ఐఏఎస్ అధికారులకు ఏముందని ప్రశ్నించారు. వైసీపీకి మేలు చేయాలనే కుట్రతో నెలనెలా ఇంత మందిని పొట్టన పెట్టుకుంటారా అని షర్మిల మండిపడ్డారు. మరోవైపు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.22 వేల కోట్లు బకాయి పడిందని షర్మిల విమర్శించారు. చివరికి మెడికల్ బిల్లులనూ పెండింగ్‌లో పెట్టారని ఆరోపించారు. వారి మొర ఆలకించే పరిస్థితే లేకుండా పోయిందన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. 11వ పీఆర్సీ ప్రకారం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐఆర్లో కూడా కోతపెట్టారన్నారు. 12వ పీఆర్సీ అమలు చేయాల్సిన ప్రభుత్వం.. 11వ పీఆర్సీలోనే కోతలు పెట్టిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఉద్యోగులను జగన్ ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు.

### సునీల్‌యాదవ్, ఉదయ్‌కుమార్‌రెడ్డికి

# బెయిల్ తిరస్కరించిన హైకోర్టు

హైదరాబాద్: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులుగా ఉన్న సునీల్ యాదవ్, ఉదయ్‌కుమార్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వారిద్దరికీ బెయిల్ ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. మరో నిందితుడు వైఎస్ భాస్కర్‌రెడ్డికి పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేసింది. సునీల్ యాదవ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఇటీవల జరిగిన విచారణలో పలు కీలక అంశాలను కోర్టు దృష్టికి సీబీఐ తీసుకెళ్లింది. వివేకా హత్యలో సునీల్ పాల్గొన్నట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని నివేదించింది. హత్య జరిగిన సమయంలో వివేకా ఇంట్లో ఆయన ఉన్నట్లు గూగుల్ టేక్ అవుట్ ద్వారా తేలిందని పేర్కొంది. దీనిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, అయితే హత్య సంఘటనలో ఆయన పాల్గొన్నారనడానికి అదొక్కటే ఆధారం కాదని సీబీఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వివేకా ఇంటి వద్ద వాచ్‌మెన్ రంగన్న, అప్రూవర్ దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలాల ప్రకారం సునీల్ యాదవ్ పాత్ర ఉంది. వివేకా హత్య అనంతరం పారిపోతుండగా గంగిరెడ్డి, దస్తగిరి, సునీల్ యాదవ్‌లను గుర్తించినట్లు రంగన్న వాంగ్మూలం ఇచ్చారు. దీనికితోడు సీసీ టీవీ ఫుటేజీ, హత్యకు ముందు, తరువాత నిందితుల మధ్య ఫోన్ సంభాషణల కాల్ డేటా రికార్డులు ఉన్నాయని హైకోర్టుకు సీబీఐ వెల్లడించింది. ఈ నేపథ్యంలో బెయిల్ మంజూరు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. మరోవైపు ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. అవినాశ్ రెడ్డి సాక్షులను ప్రభావితం చేస్తున్నారని ఆరోపిస్తూ దస్తగిరి ఈ పిటిషన్ దాఖలు చేశారు.

# కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

- గిరిజనులకు పిలుపునిచ్చిన కొండారెడ్డి నరహరి ప్రసాద్
- భీమవరం, తణుకు, పాలకొల్లు నియోజకవర్గాల్లో ప్రచారం



భీమవరం: రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గిరిజనులకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి ప్రసాద్ పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం, తణుకు, పాలకొల్లు నియోజకవర్గాలలో శుక్రవారం ఆయన పర్యటించి గిరిజనులకు రాబోయే కూటమి ప్రభుత్వంలో జరగబోయే మేళ్లను వివరించారు. భీమవరంలో పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సాలా మల్లేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి బండి రాజేష్, భీమవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి రామాంజనేయులుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొండారెడ్డి మాట్లాడుతూ కూటమి బలపరిచిన జనసేన భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గంలోని 9 వేల మంది గిరిజనులకు పిలుపు ఇచ్చారు. దుర్మార్గపు వైసీపీ పాలనలో గిరిజనుల సంక్షేమం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. గిరిజనులపై అవమానకరమైన దాడులకు పాల్పడుతూ వారి ఆత్మ గౌరవాన్ని సైతం వైసీపీ నాయకులు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లినా జగన్ రెడ్డి ప్రభుత్వంపై గిరిజనులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్య, వైద్య, ఉపాధి అవకాశాలన్నింటిలో రాష్ట్రం తిరోగమనం పాలైందన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమేనన్నారు.

### గిరిజన విద్యను నాశనం చేసిన జగన్

గత తెలుగుదేశం పార్టీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళితులు, గిరిజనులపై ఉన్నటువంటి మమకారంతో అంబేద్కర్ విదేశీవిద్య పథకంతో పేద పిల్లలకు సైతం విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించి అగ్ర స్థాయి కంపెనీలలో ఉద్యోగాలు సాధించుకునేలా చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం ద్వారా ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించారు. గురుకుల పాఠశాలు, ఏకలవ్య మోడల్ స్కూల్, తదితర అత్యాధునిక మౌలిక వసతులు కల్పించి గిరిజన విద్యార్థుల భవితకు బాటలు వేశారు. విద్యకు ఇంతటి ప్రాధాన్యం కల్పించిన చరిత్ర నారా చంద్రబాబు నాయుడిది అయితే జగన్ రెడ్డి మోసపూరిత హామీలతో గోడలకు రంగులు మాత్రమే వేసి విద్యార్థులు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాడు. చంద్రన్న ప్రభుత్వం గిరిజన విద్యాభివృద్ధికి ప్రవేశపెట్టిన అనేక పథకాలను జగన్ రెడ్డి నిర్దాక్షిణ్యంగా రద్దుచేసి గిరిజన విద్యార్థులను నట్టేట ముంచాడని కొండారెడ్డి ధ్వజమెత్తారు.

### గిరిజనుల ఆరోగ్యం పట్టని జగన్

ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు డోలీల మరణాలు తప్పడం లేదు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం డోలి కష్టాలను అరికట్టడానికి, గిరిజనుల ప్రసవ వేదన సమయంలో తల్లులకు అండగా నిలబడటానికి ఫీడర్ అంబులెన్సులను ఏర్పాటు చేస్తే వాటిని జగన్ రెడ్డి రద్దు చేశాడు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను చంద్రబాబు బలోపేతం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం అటువంటి విధానాలన్నింటిని రద్దుచేసి తిరిగి డోలి మరణాలు ఎక్కువయ్యేలా చేసిందని కొండారెడ్డి విరుచుకుపడ్డారు.

### ఉపాధి లేక వలసలు

రాష్ట్రంలో గిరిజన యువత వలసలు తీవ్రంగా పెరిగిపోయాయి. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అనేక ప్రముఖ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలను కల్పించారు. సైకో జగన్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో ఎన్ని కంపెనీలు రాష్ట్రానికి తీసుకొచ్చి ఎంతమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాడో చెప్పాలి. రాష్ట్రంలో గిరిజనుల విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలన్నింటినీ తిరిగి గాడిలో పెట్టాలంటే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడబోయే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని కొండారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తణుకు, పాలకొల్లు నియోజకవర్గాలలో సైతం పర్యటించి గిరిజనులకు రాబోయే కూటమి ప్రభుత్వంలో జరగబోయే మేళ్లను వివరించారు. తణుకు కూటమి అభ్యర్థి అరిమిల్లి రాధాకృష్ణతో పాటు ప్రచారం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా టిడిపి ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎలుబాడీ ఈశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా టిడిపి ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి గెరక రాజేశ్వరి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# మచిలీపట్నం వైసీపీ అభ్యర్థి కిట్టుపై హత్యాయత్నం కేసు

మచిలీపట్నం: కృష్ణాజిల్లా మచిలీపట్నం శాసనసభ వైసీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)పై హత్యాయత్నం కేసు నమోదైంది. గురువారం బందరు 8వ డివిజన్ విశ్వబ్రాహ్మణ కాలనీలో వైసీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా జనసేన నేత కర్రి మహేష్ ఇంట్లోకి కిట్టు అనుచరులు చొరబడి దాడి చేశారు. ఈ ఘటనలో పేర్ని కిట్టుతో పాటు మొత్తం ఆరుగురిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఏ1గా పేర్ని కిట్టును పోలీసులు పేర్కొన్నారు. ఆయనతో పాటు చిలకలపూడి గాంధీ, చిలంకుర్తి వినయ్, శీనయ్య, ధనబాబు, లంకే రమేష్‌ను నిందితులుగా చేర్చారు. వీరిలో కిట్టు మినహా మిగతా ఐదుగురిని అరెస్ట్ చేశారు. మరోవైపు బాధితుడిగా ఉన్న జనసేన నేత కర్రి మహేష్ పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అతడితో పాటు మరో ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఇరువర్గాల ఘర్షణలో కులం పేరుతో దూషించారంటూ వైకాపాకు చెందిన నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేయడం గమనార్హం.

### ఏం జరిగిదంటే..

మచిలీపట్నంలో వైకాపా తరపున మాజీ మంత్రి పేర్ని నాని తనయుడు పేర్ని కిట్టు పోటీ చేస్తున్నారు. గురువారం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కాలనీలో ఆడంబరంగా ప్రచారం నిర్వహించారు. ఇదే కాలనీలో జనసేన నేత కర్రి మహేష్ నివాసం ఉంది. స్వర్ణకారుడైన ఆయన గత మున్సిపల్ ఎన్నికల్లో జనసేన తరపున పోటీచేసి ఓడిపోయారు. తర్వాత ఒక బ్యాంకులో అప్రయిజర్‌గా పనిచేస్తున్నారు. పేర్ని కిట్టు ప్రచారవాహనం మహేష్ నివాసం వద్దకు చేరుకోగానే పెద్దఎత్తున బాణసంచా కాల్చగా, నిప్పురవ్వలు ఇంట్లోకి దూసుకెళ్లాయి. దీంతో అక్కడున్న మహిళలు బాణసంచా ఎందుకు కాలుస్తున్నారని ప్రశ్నించారు. దీంతో రెచ్చిపోయిన కిట్టు అనుచరులు మహేష్ నివాసంపై దాడిచేశారు. అందిన వస్తువునల్లా ధ్వంసం చేశారు. కారు అద్దాలు పగలగొట్టారు. పూలకుండీలు ధ్వంసం చేశారు. మహేష్ భార్య హేమలతపై దాడి చేశారు. ఆమె మెడలోని తాళిబొట్టును లాగేశారు. అడ్డుకున్న ఆమె అత్త జ్ఞానప్రసూనాంబను నెట్టేయడంతో ఆమె తలకు గాయమైంది. హేమలతపై పైశాచికంగా వ్యవహరించారు. అక్కడే ఉన్న హేమలత కుమారుడు. సాయికృష్ణ రామబ్రహ్మం, కుటుంబసభ్యులు గోకుల్, నాగబాబుల పైనా చేయి చేసుకున్నారు. ఇది జరుగుతున్న సమయంలోనే అక్కడికి మహేష్ చేరుకున్నారు. ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నించగా ఆయనపైనా దాడిచేశారు. ప్రచార వాహనంలోనే కూర్చున్న పేర్ని కిట్టు.. దాడి చేస్తున్న అనుచరులను ప్రోత్సహించారు

# వేముల రోహిత్ దళితుడు కాదు.. కేసు మూసేస్తున్నాం

### హైకోర్టులో పోలీసుల పిటిషన్




హైదరాబాద్: 2016 జనవరిలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు దారితీసిన హెచ్‌సీయూ విద్యార్థి వేముల రోహిత్ వేముల ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వేముల రోహిత్ దళితుడు కాదని, అతడి అసలు కులం ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అందుకే ఈ కేసును మూసివేస్తున్నామంటూ తెలంగాణ హైకోర్టులో పోలీసులు కేసు మూసివేత పిటిషన్ దాఖలు చేశారు. వేముల రోహిత్ కుటుంబానికి చెందిన కుల ధ్రువీకరణ పత్రాలను ఫోర్జరీ చేశారని, రోహిత్ దళితుడని చెప్పేందుకు ఆధారాలు లేకపోవడంతో కేసును మూసివేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. కాగా ఈ పోలీసుల పిటిషన్‌పై దిగువ స్థాయి కోర్టులో అప్పీలు చేసుకోవచ్చని వేముల రోహిత్ కుటుంబానికి హైకోర్టు సూచించింది. దీంతో ఈ కేసులో నిందితులుగా ఉన్న సికింద్రాబాద్ మాజీ ఎంపీ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ అప్పారావు, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీతో పాటు పలువురు ఏబీవీపీ నేతలు సహా ఈ కేసులో నిందితులకు పోలీసులు ఉపశమనం కల్పించినట్టయ్యింది.

# ప్రకాష్‌రెడ్డి చేతనైతే వలసలు ఇప్పటికైనా ఆపుకో



- నీ పార్టీని కాపాడుకోలేని వాడివి.. ప్రజలకు ఏం చేస్తావ్
- మాజీ మంత్రి పరిటాల సునీత మండిపాటు
- వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

రాప్తాడు (చైతన్యరథం): ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి చేతనైతే.. మీ పార్టీలో వలసలు ఆపుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో 90కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. పరిటాల సునీత సమక్షంలో ఆత్మకూరు మండలం పి.యాలేరు గ్రామం నుంచి 18కుటుంబాలు. వై.కొత్తపల్లి గ్రామం నుంచి 2కుటుంబాలు, కనగానపల్లి మండలం కోనాపురం గ్రామం నుంచి 11 కుటుంబాలు, తగరకుంట గ్రామం నుంచి 5కుటుంబాలు, చెన్నేకొత్తపల్లి మండలం, ప్యాదిండి గ్రామం నుంచి 11కుటుంబాలు, రామగిరి మండలం, దుబ్బార్లపల్లి గ్రామం నుంచి ఒక ముఖ్య నాయకుడు, పెద్ద కొండాపురం గ్రామం నుంచి 5కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే అనంతపురం క్యాంప్ కార్యాలయంలోనే పరిటాల సిద్దార్థ సమక్షంలో అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామం నుంచి 20కుటుంబాలు, కనగానపల్లి మండలం నరసంపల్లి గ్రామం నుంచి 11కుటుంబాల వారు పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికలకు ఇక 10రోజులు కూడా గడువు లేదని.. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారు అనుక్షణం ప్రజల మధ్యనే ఉండాలన్నారు. వీలైనంత మందిని టీడీపీ వైపు వచ్చేలా చేయాలన్నారు. కూటమి విడుదల చేసిన మ్యానిఫెస్టోకి సంబంధించిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు బెదిరింపులు మానేసి.. సొంత పార్టీ నాయకులకు ఇప్పుడు న్యాయం చేయాలని సూచించారు. అసలు మీ పార్టీని కాపాడుకోలేని వారు.. ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.

## వైసీపీతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం

### - సవితమ్మ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు



పెనుకొండ (చైతన్యరథం) : వైసీపీని ప్రజలు నమ్మడం లేదని, ఐదేళ్ల పాలనలో ప్రజల్ని దోచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందని నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ వ్యాఖ్యానించారు. గడిచిన ఐదేళ్లుగా ప్రజలపై అనేక భారాలు మోపిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. సంక్షేమం పేరుతో రూ.100 ఇచ్చి మరో చేత్తో రూ.1000 లాగేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి అనేది లేదని, యువత ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని అన్నారు. వలసలను అరికట్టి ఉన్న ప్రాంతంలోనే యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని సవితమ్మ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రొద్దం మండలం కోగిర గ్రామం, పెనుకొండ మండలం కురుబవాండ్లపల్లి, రాంపురం పంచాయతీల నుంచి దాదాపు 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారికి సవితమ్మ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి గెలుపు రాష్ట్రానికి మలుపు

### - పుట్టపర్తిలో బికే పార్థసారథి ఎన్నికల ప్రచారం



పుట్టపర్తి (చైతన్యరథం): కూటమి గెలుపు రాష్ట్రానికి మలుపు అవుతుందని హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికే పార్థసారథి వ్యాఖ్యానించారు. శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం, ఎర్రవంకపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బికే పార్థసారథి మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధి కోసమే ఎన్డీయే కూటమితో పొత్తుపెట్టుకోవడం జరిగిందని, రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని బికే పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టా సమక్షంలో వైకాపా నుండి 40 కుటుంబాలు టీడీపీ లోకి చేరిక..



మైదుకూరు (చైతన్యరథం): దువ్వూరు మండలం భీమునిపాడు ఎస్సీ కాలనీ కి చెందినా వైకాపా నాయకులు జ్యోష్ఠది దేవరత్నం, సామెల్, దేవానందం, ఓబులేసు, రాజు, రాజా, విక్కీ రమేష్, కాలేబు, ఆనంద్, సుజిత్, సందీప్, బిర్రు ప్రసాద్, జంగం సుబ్బరాయుడు తదితర 40 కుటుంబాలు రామాంజనేయరెడ్డి, ఓబులేసు ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీ లోకి చేరినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణా రెడ్డి, సంజీవ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## కాపులను ముంచిన జగన్‌రెడ్డి

### - ఆత్మీయ సమావేశంలో గల్లా మాధవి మండిపాటు



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీచేస్తే వైసీపీ దివాలా తీస్తుందనే భయం జగన్‌రెడ్డిని పట్టిపీడిస్తుందని, కాబట్టే ఎన్నికల ప్రచారంలో ఎన్డీయే కూటమిపై అవాకాలు- చవాకులు పేలుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలుపు కోసం ముఖ్యమంత్రి జగన్ అనేక స్టంట్లు వేస్తున్నారని, ఎన్ని పబ్లిసిటీ స్టంట్లు వేసిన వైసీపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. శుక్రవారం గుంటూరులో నిర్వహించిన కాపు ఆత్మీయ సమావేశంలో టీడీపీ స్టార్ క్యాంపైనర్ వంగవీటి రాధకృష్ణ, పెమ్మసాని చంద్రశేఖర్, తులసి రామచంద్ర ప్రభుతో కలిసి మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై కాపు నాయకుల చేత వైసీపీ నిరాధార ఆరోపణలు చేయిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు కాపు, బలిజ బాంధవుడని, జగన్ రెడ్డి కాపు ద్రోహి అని మాధవి దుయ్యబట్టారు. ఎస్.వి యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలోనే బలిజ సామాజికవర్గానికి చెందిన అంతరాజీ మోహన్‌ను యూనివర్సిటీ ఛైర్మన్ చంద్రబాబు నియమించారని అన్నారు. టీడీపీ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ఇతర అగ్రవర్ణాల వారి కంటే వెనుకబడి ఉన్న కాపు సామాజికవర్గాన్ని ఆదుకునే ప్రయత్నంలో చంద్రబాబునాయుడు ఎంతో ముందు చూపుతో జనరల్ కేటగిరీ పేదల కోటాలో 5 శాతం రిజర్వేషన్లు కాపులకు కేటాయించారని, 2019లో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చీ రాగానే కుట్ర పూరితంగా ఆ రిజర్వేషన్లను తొలగించారని మండిపడ్డారు. కాపులకు 5% రిజర్వేషన్ రద్దుతో గత మూడేళ్లలో విద్యాసంస్థల్లో మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో కాపులకు తీరని అన్యాయం జరిగింది. జగన్ రెడ్డి చెబుతున్న సచివాలయ ఉద్యోగాల్లోనే దాదాపు 13వేల ఉద్యోగాలు కాపు యువత కోల్పోయారని అన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో కాపులకు తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా తన సామాజికవర్గం వాళ్లకే ప్రాధాన్యత కలిగిన అన్ని పోస్టులను జగన్‌రెడ్డి అప్పనంగా కట్టబెట్టేశాడు. కనీసం అలాంటి పోస్టులలో 5% కూడా కాపులకు ఇవ్వకుండా జగన్ వివక్ష చూపించాడు.రాజకీయంగా విద్యాపరంగా ఆర్థికంగా కాపులు ఎదగడం జగన్ రెడ్డికి ఏమాత్రం గిట్టడం లేదని, తన సామాజిక వర్గం ఏమవుతుందో అన్న అభద్రత భావంతో జగన్ ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాని మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే పెన్షన్ 4వేలు అందజేత

### - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



చిత్తూరు (చైతన్యరథం): చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే పెన్షన్ రూ.4000 అందుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాలెం, నాయనిచెరువు, తోపతిపల్లి, పెద్దిశెట్టిపల్లి గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చిత్తూరు శాసనసభ అభ్యర్థి గురజాల జగన్మోహన్, పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావుకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేసి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాల ముందు వైసీపీ మేనిఫెస్టో ఎందుకు పనికిరాదని అన్నారు. సామాజిక పెన్షన్లు రూ.4 వేలకు పెంపుతో పాటు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతిరైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల మహిళలకు 50 ఏళ్లకే పెన్షన్, ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఏడాదికి తల్లికి వందనం పేరుతో రూ.15000 చొప్పున సాయం, ఇంటింటికి త్రాగునీరు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు రూ.3 వేల భృతితో పాటు సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ కానుకలు అందించడం జరుగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని సప్తగిరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాకాలలో వైసీపీకి బిగ్ షాక్... టీడీపీలో పెద్ద ఎత్తున చేరికలు

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పులవర్తి నాని



చంద్రగిరి (చైతన్యరథం): పాకాల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. వైసీపీలో ఇమడలేక తెలుగుదేశంపార్టీ సిద్ధాంతాలు నచ్చి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో పార్టీలో చేరుతున్నారు. శుక్రవారం పాకాల మండలం, ఉప్పరపల్లి పంచాయతీ, ఉప్పరపల్లికి చెందిన వైసీపీ నాయకులు ఎం.లోకనాథం, యస్. రామచంద్ర, యస్.కిషోర్ కుమార్, బాలాజీ, రవి, దేవ, మంజుల, రెడ్డెమ్మ, రూపేష్, తరుణ్, మహేష్, ధనరాజ్, సరస్వతి తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అందరి అజెండా పులివర్తి నానిని భారీ మెజార్టీతో గెలిపించడమేనని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు తీవ్ర అన్యాయానికి గురయ్యాయని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

# మా మానసిక వేదనకు జగనే కారణం

- ఎప్పుడైనా ఒకటోతేదీన జీతాలు, పెన్షన్లు ఇచ్చారా ?
- అండగా ఉండే టీడీపీకే మా సపోర్ట్
- వేమిరెడ్డి, ఇంటూరికి మద్దతు తెలిపిన పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లు



కందుకూరు (చైతన్యరథం): కందుకూరులోని కోవూరు రోడ్డు 8వ లైన్లో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్ల ఆత్మీయ సమావేశం రిటైర్డ్ ఉద్యోగి రావులకొల్లు వెంకటేశ్వర్లు (ఆర్వి) అధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన వారంతా, నేతలతో ఆవేదనను పంచుకున్నారు. రాష్ట్రం విభజన తర్వాత చంద్రబాబు 44% ఫిట్మెంట్ ఇస్తే, జగన్ వచ్చాక 26% రివర్స్ పీఆర్సీ ఇచ్చారని అన్నారు. ఇప్పటికే నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయని, అరియర్స్ కూడా చెల్లించలేదని చెప్పారు. టీడీపీ పాలనలో ఒకటీ రెండు తేదీల్లో జీతాలు, పెన్షన్లు చేతికి అందేవని... ఇప్పుడు 15 వ తేదీకి కూడా కూడా అకౌంట్లో డబ్బులు పడడం లేదని వాపోయారు. హెల్త్ కార్డు కోసం నెలకు 300 చొప్పున కట్ చేస్తున్నారని అయినప్పటికీ ఏ ఆసుపత్రిలో కూడా క్యాష్ ట్రీట్మెంట్ అందడం లేదని బాధపడ్డారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం వస్తేనే తమ కష్టాలు తీరుతాయన్న గట్టి నమ్మకంతో ఉన్నామని వారంతా తెలియజేశారు.

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ప్రభుత్వంలో అభివృద్ధిలో మిమ్మల్ని అందరిని భాగస్వామ్యం చేస్తామని, మీ సూచనలు సలహాలతో ముందుకెళతామని తెలిపారు.కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపే విషయాన్ని తాను అప్పుడే వ్యతిరేకించానని, కానీ జగన్ చుట్టూ ఉండే కోటరీ, తన మాటలను పెడచెవిన పెట్టి ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు.

ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గురుసమానులైన మీ అందరికీ తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ ఇబ్బంది వచ్చినా తనను కలవచ్చని ధైర్యం చెప్పారు.

నూకసాని బాలాజీ మాట్లాడుతూ.. రాబోయే ప్రభుత్వంలో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లకు మేలు చేసేలా చంద్రబాబు ఇప్పటికే కీలక నిర్ణయాలు తీసుకున్నారని, అవన్నీ తప్పక అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ముందుగా సమావేశంలో నేతలను ఘనంగా సత్కరించారు. దాదాపు 200 మందికి పైగా సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సంఘం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చిమ్మిరి నరసింహం, ప్రతినిధులు మంచిరాజు మురళీ మోహన్, కేవీఎస్ వెంకటేశ్వర్లు, మద్దిల వెంకటేశ్వర్లు, విప్పగుంట నాగ రాజారావు, శ్రీరామగిరి రామచంద్రరావు, గణపతిరాజు శేషగిరి రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేయగల సత్తా ఉన్న నాయకుడే చంద్రబాబు

## – 25వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో బోండా ఉమామహేశ్వరరావు



విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం):తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబుకి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అని ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్ లెనిన్ సెంటర్ విజయ డైరీ పార్లర్ వద్ద నుండి సీతారాంపురం ఓల్డ్ఎంప్లామెంట్ కార్యాలయం వరకు జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు ఎన్నికల ప్రచార రోడ్ షో ను నిర్వహించారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ.. గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని, చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందని ఆయన అన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఎన్నికలకు ఇంకా 10 రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది ఈ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని పాల ద్రోలి మళ్లీ ప్రజలకు స్వర్ణ యుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడదానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాద్ చిన్నిని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బోండా ఉమామహేశ్వరరావుకి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల గోపీనాథ్, సుబ్బారావు, మాచర్ల పావని, సీతామహాలక్ష్మి,అంజాద్, అంజి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అధికార వైయస్సార్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరికలు



జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన అధికార వైయస్సార్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కాకుమాను వెంకట నరేష్, కాకుమాను శ్రీధర్, రాకుమాను జగదీష్, కాకుమాను శ్రీనివాస్ రావు, యల్లము మాధవ్, కక్కెర విశ్వనాథం,మొగతా సత్యనారాయణ, కక్కెర వెంకటేశ్వర్లు, కొమ్మర గిరి వెంకటకృష్ణ, సింగవరపు లచ్చన్న, ముంద్రా బంగారయ్య, ముంద్ర నాగేశ్వరరావు, కొత్తపల్లి వీరభద్రరావు, కసుకుర్తి రామారావు, షేక్ జాన్ బాషా (ఆర్ఎంపి), కనగాల రామకోటయ్య, లింగగిరి పిచ్చయ్య, పులగం అప్పారావు, అధికార వైఎస్ఆర్ పార్టీని వీడి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ బీజేపీ జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తాతయ్య పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య గ్రామ తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి : వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం) : వైసీపీ నాయకుల అసత్య ప్రచారం మానుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు మీడియా ముఖంగా హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ.. రెండు కోట్ల యాభై ఎనిమిది లక్షలతో మంచినీటి వసతి కల్పించేందుకు అనుమతులు తీసుకు వస్తే ఆపింది మీ వైసిపి పార్టీ గవర్నమెంట్ కాదా.. అంతేకాక వేల లారీల గ్రావెల్ తవ్వుకు పోయింది మీకు తెలియదా అని వేగుళ్ల విమర్శించారు . తోట త్రిమమూర్తులు ఓటమి భయం పట్టుకుందని, నా కుటుంబ సభ్యులు అంతా నా కోసం ప్రసారం చేస్తుంటే రాజకీయాలలో మాటా మాటా రావడం మామూలే కానీ మీరు రాజకీయ వ్యభిచారి కనుకనే అరోజు పిల్లి సుభాష్ చంద్రబోస్ పై మీరు చేసిన దాడి అందరికి తెలిసిందే ...! తోట నెగ్గుతారనే నమ్మకం ఉంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యే గా పోటీకి రావాలని సవాల్ విసిరారు .సస్య శ్యామలంగా ఉన్న మండపేటకు తోట త్రిమూర్తులు వచ్చిన తరువాతనే మండపేటలో రౌడీ పరిపాలన మొదలయ్యిందన్నారు. కరోనాలో నేను చేసిన సేవలు మీకు తెలియక పోయినా మీ పార్టీ నాయకులకు తెలుసని ఎద్దేవా చేశారు.

# వైసీపీ పాలనతో వచ్చిన కష్టాలు కూటమి గెలుపుతోనే తొలగుతాయి

## – బండారు బ్రదర్స్



కొత్తపేట (చైతన్యరథం): వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ అయిదేళ్ల జగన్ పాలనలో ప్రజలు పడిన కష్టాలు తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమితోనే ప్రభుత్వం ఏర్పడటం ద్వారా తొలగుతాయని కొత్తపేట నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బందారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు.కొత్తపేట మండలం బిళ్లకుర్రు,వానపల్లి గ్రామాలలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సత్యానందరావు,శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో పన్నులు,ధరల పెరుగుదలతో పేదలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారిని అధిగమించి మరలా వారు నిలదొక్కుకునే విధంగా ఉమ్మడి మేనిఫెస్టో ఉందని అన్నారు.పేదల పక్షపాతులైన చంద్రబాబు, పవన్లు ఈ మేరకు మేనిఫెస్టోని రూపొందించారని తెలిపారు.డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ అయిదు లక్షల వరకూ పెంచడం మహిళలు ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే అని న్నారు.ఎస్సీ,బీసీ లకు 50 సంవత్సరాలకే పెన్షన్ అందించడం లబ్దిదారులకు మరింత చేదోడువాదోడుగా ఉంటుందని వివరించారు.రాష్ట్ర పరిస్థితుల దృశ్యా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకం వుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మండల మరియు బిళ్లకుర్రు, వానపల్లి గ్రామ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేయాలి : కొమ్మాలపాటి



పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గం అమరావతి గ్రామంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని.. మళ్లీ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోవాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాక నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి లావు కృష్ణ దేవరాయలుని పెదకూరపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపిచాలని ఓటర్లకు సూచించారు.

# సంక్షేమం పేరుతో ప్రతి పథకంలోను స్కామ్లు చేసిన జగన్ సంక్షేమ పథకాలకు చిరునామా

## – తెలుగుదేశం పార్టీ 10వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దెతో కలిసి ప్రచారం చేసిన నందమూరి రామకృష్ణ

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం సంక్షేమం పేరుతో అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకంలోనూ స్కామ్ ఉందని, ప్రజా సంక్షేమ పథకాలకు చిరునామా తెలుగుదేశం పార్టీయేనని ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్లోని ఆర్ఆర్ గార్డెన్స్ కోనేరు మధుసూధన్రావు పార్కు దగ్గర నుంచి జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 13వ తేదిన జరగనున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా వైఎస్.జగన్మోహన్రెడ్డి రాక్షస పాలనను చూశామని అన్నారు. వ్యవస్థలను అన్నింటిని నాశనం చేశారని అన్నారు. ఎవ్వరికి సెక్యూరిటీ లేదన్నారు. ఎన్టీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను దేశం మొత్తం అమలు చేస్తోందన్నారు. సంక్షేమానికి చిరునామా తెలుగుదేశం పార్టీ అన్నారు. విద్యుత్, బస్సు ఛార్జీలు, ఇంటి పన్నులు పెంచారని చెప్పారు. ఇసుకను బ్లాక్ మార్కెట్కు విక్రయించి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, విజయవాడ ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు.

ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లతో జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చాడని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంక్షేమం కోసం వైఎస్. జగన్మోహన్రెడ్డి ఏమాత్రం కృషి చేయకపోగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం సరఫరా చేసిన కల్తీ మద్యం తాగి ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మరణించారని చెప్పారు. ఇంకా లక్షల సంఖ్యలో తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రుల్లో మృత్యువు కోసం ఎదురు చూస్తున్నారని





చెప్పారు. పేదల ఆరోగ్యంపై జగన్మోహన్రెడ్డికి ఏమాత్రం జాలి లేదని అన్నారు. చదువు పూర్తి అయినా ఫీజు రీఎంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులకు సర్టిఫికెట్లు చేతి రాలేదని యువత తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఒక్కొక్క కాలేజీలో వేల సంఖ్యలో సర్టిఫికెట్లు బీరువాల్లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీ నాయకులను పోలీసులను అడ్డుపెట్టుకుని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వ్యవస్థలను అన్నింటిని జగన్ నిర్వీర్యం చేస్తున్నాడన్నారు. ప్రజలందరూ ఈ విషయాలను గమనించాలన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం అంటూ అనేక స్కామ్లను జగన్ ప్రభుత్వం పాల్పడుతోందని అన్నారు. ఓటు ద్వారా రాజధాని అమరావతిని కాపాడుకోవాలని అన్నారు. యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు మంచి చదువు, వ్యాపారులకు వ్యాపారం రాజధానివల్ల వస్తాయని, కూలీలకు రోజువారి పనులు కూడా అమరావతిని రాజధానిగా చేసుకోవడం వల్ల కలుగుతాయని చెప్పారు. వైఎస్సార్సీపీ కుట్రలో భాగంగా ఈ నియోజకవర్గంలో జనసేన గుర్తు అయినా గాజుగ్లాసు గుర్తును కూడా బ్యాలెట్ పేపర్లో పెట్టించారని, ఓటర్లు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేయాల్సిందిగా ఆయన కోరారు. కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా, చంద్రబాబునాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారా అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. మన అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గెలిచి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి ఎంతోమేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం శ్రీనివాస్, పోతంశెట్టి నాగేశ్వరరావు, ముమ్మనేని ప్రసాద్, పాలగాని జగన్మోహనరావు, జయప్రకాష్, రాజేంద్ర, నందమూరి శ్రీనివాస్, వాసు, చలసాని రోజా తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లుగా రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న వైసీపీ వైరస్కి వ్యాక్సిన్ రాబోతుంది

## - ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు - మరో 10 రోజుల్లో వైసీపీ అంతం



**ముమ్మిడివరం (చైతన్యరథం):** ఐదేళ్లుగా రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న వైసీపీ వైరస్కి వ్యాక్సిన్ రాబోతుందని దాట్ల బుచ్చిబాబు అన్నారు. పేద ప్రజల సంక్షేమ ఫలాల్ని పార దర్శకంగా ప్రజలకు అందించేం దుకు చంద్రబాబు నాయుడు ప్రత్యేకంంగా రూపకల్పన చేసిన మేనిఫెస్టో ద్వారా ప్రజలకు మేలు చేకూరనుందన్నారు. సంక్షేమం అందిస్తున్నామన్న ముసుగులో నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి పేదప్రజల నడ్డి విరుస్తున్న అరాచక వైసీపీ పాలన అంతమొందించేందుకు ప్రజలంతా నడుంకట్టాలని ముమ్మిడివరం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామంలో శుక్రవారం సుబ్బరాజు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ.. వైసీపీ అరాచక పాలన పోయి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ నేతృత్వంలో మంచి పరిపాలన పొందేందుకు అంతా వచ్చే నెల 13వ జరగబోయే ఎన్నికల్లో ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రశాంతంగా ఉండే ముమ్మిడివరం నియోజకవర్గంలో వివాదాలకు కారణం గా నిలుపుతున్న నాయకులను నమ్మవద్దని, అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం పనిచేసే నాయకుడ్ని ఎన్నుకోవాలని కోరారు. గడిచిన అయిదేళ్ల కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు. సుబ్బరాజు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ప్రజలు ఆయనకు అడుగడుగునా స్వాగతం పలికారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



రామచంద్రపురం నియోజక వర్గం ఇంటింటా ప్రచారంలో కాజులూరు మండలం కోలంక లో ఎన్డీఏ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వాసంశెట్టి సుభాష్, గంటి హరీష్ మధుర్ ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న సౌమ్య

- వైసీపీని వీడి భారీగా టీడీపీలోకి వస్తున్న శ్రేణులు
- పలుచోట్ల విభిన్న వర్గాలతో ఆత్మీయ సమావేశాలు
- కార్యకర్తలకు తంగిరాల సౌమ్య దిశానిర్దేశం

**నందిగామ (చైతన్యరథం):** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థుల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఒకవైపు ఇంటింటి ప్రచారం, మరోవైపు వైసీపీని వీడి పార్టీలోకి భారీగా వస్తున్న శ్రేణులకు కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య సాదర స్వాగతాలు, ఇంకోవైపు కార్యకర్తలతోనూ, వివిధ సామాజిక వర్గాలతోనూ ఆత్మీయ సమావేశాలు ఊపందుకున్నాయి. శు క్రవారం వీరులపాడు మండలంలో జగన్నాధపురం, నర్సింహారావు పాలెం, పొన్నవరం, జమ్మవరం, బోడవాడ, గోకరాజుపల్లి గ్రామాల్లో తంగిరాల సౌమ్య విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోకవర్గ వ్యాప్తంగా కూటమి అభ్యర్థులు తమ పరిధిలో విభిన్న కార్యక్రమాల్లో చేపడుతున్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ ఐదేళ్ల అరాచకం, అవినీతి పాలన, రాష్ట్ర భవిష్యత్-చంద్రబాబు



ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం, ఆయావర్గాల సంక్షేమానికి టీడీపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. అదే సమయంలో ఆయా ప్రాంతాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తీసుకోవాల్సిన చర్యలపై తంగిరాల సౌమ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. టీడీపీ కూటమిలోని జనసేన, బీజేపీ శ్రేణులు ఆ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నాయి.

# నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలను నా జీవితంలో మరువలేను

## - నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న వసంత

**మైలవరం (చైతన్యరథం):** నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలను నా జీవితంలో మరువలేనని తెదేపా కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. మైలవరం మండలం మర్సుమల్లి గ్రామంలో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీమంత్రి కొత్తపల్లి జవహర్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) కూడా పాల్గొన్నారు. తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, వైకాపా అధికారంలోకి రాకపోతే సంక్షేమ పథకాలన్నీ రద్దవుతాయని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. మహాకూటమి అధికారంలోకి వస్తేనే పేదలకు ఎక్కువ లబ్ధి కలుగుతుందన్నారు. మద్యం, ఇసుక ధరలు విపరీతంగా పెంచారన్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన చెందారు. ఒక చేత్తో రూ.1వంద ఇచ్చి మరో చేత్తో రూ.1 వెయ్యి దోచేస్తున్న



జగన్మోహన్ రెడ్డి మాయ మాటలకు మోసపోవద్దని తెలిపారు. ప్రజలు చేయవలసిందిగా ఒక్కటే చంద్రబాబు నాయుడుకి మద్దతుగా నిలుస్తు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. మహాకూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీలతో గెలిపించాలని కోరారు. మహాకూటమి కార్యాలయాన్ని ప్రారంభించారు. బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రం

- పునర్నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది : దామచర్ల జనార్ధన్



ఒంగోలు (చైతన్యరథం): జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయడానికి కలసి వచ్చే వారందరికీ తమ పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని టీడీపీ నేత దామచర్ల జనార్ధన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నేతృత్వంలో పనిచేసేందుకు అన్నివర్గాల వారు టీడీపీలోకి వస్తున్నారని, అందరూ కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో ఒంగోలు కూటమి అభ్యర్థి విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. శనివారం దామచర్ల జనార్ధన్ సమక్షంలో ఒంగోలు నగరానికి చెందిన పలువురు కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. వారికి జనార్ధన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధి కూటమితోనే సాధ్యమని, వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. దోచుకోవడం... దాచుకోవడం తప్ప సాధించింది శూన్యమన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ అరాచకం సృష్టించారని అన్నారు. జగన్ పాలన పట్ల వైసీపీ నాయకులు, కార్యకర్తలు సైతం విముఖంగా ఉన్నారని, ఇక ఆ పార్టీలో ఉండలేకనే టీడీపీలో చేరుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలవడం ఖాయమని, పార్టీకి అంకితమే పనిచేసేవారికి పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందన్నారు.

## ప్రజల స్థిరాస్తులను లాగేసుకునేందుకే జగన్‌రెడ్డి కుట్ర

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని రైతుసంఘాల ధర్నా



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను శుక్రవారం నుంచి రాష్ట్రంలో అమలు చేస్తామని ప్రకటించి అందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌లకు కానుమోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ను మోడల్ ఆఫీస్‌గా ప్రకటించిన నేపథ్యంలో... ఈ చర్యకు నిరసనగా శుక్రవారం రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేతలు, సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావుల నేతృత్వంలో రాజకీయపార్టీలకు అతీతంగా బాపులపాడు మండలంలోని రైతులు అత్యవసరంగా సమావేశమై భూహక్కు సర్వే రాళ్ళతో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో 90లక్షల పట్టాదారులు, 22.60 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములు, 13వేల పైచిలుకు గ్రామ పంచాయితీలలోని 85లక్షల ఆస్తులు, 110 పట్టణాలలో 40లక్షల స్థిరాస్తులు, 10లక్షల ప్లాట్లు, 3దశల్లో రీసర్వే చేస్తామని చెప్పి ప్రజలను రైతులను ఏదశలోకూడా భాగస్వామ్యం చెయ్యకుండా ఈ యాక్ట్ ను అమలు చేస్తామని చెప్పటం మూర్ఖత్వపు చర్య అన్నారు. ఈ యాక్ట్ అమలైతే అధికారపార్టీ నేతల ఒత్తిడలతో నిరక్షరాస్యులు, రైతుల భూములను ఇతరుల పేర్లపై నమోదు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యాక్ట్‌లో టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టి.ఆర్.ఓ) కు అపరిమిత అధికారాలిచ్చి ప్రజల ఆస్తులను వైసీపీ నాయకులకు దారాదత్తం చెయ్యటానికేనని, ఇది కుట్రతో కూడుకున్న వ్యవహారమేనని వైసీపీ నాయకుల ప్రలోభాలు అధికం అవుతున్న ప్రస్తుత సమయంలో అధికారుల చేతుల్లో భూ యాజమాన్య హక్కులను నిర్ణయించే అధికారం ఉంచటం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని పౌరుల హక్కులను కాలరాసే విధంగా ఉన్న ఈ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్డీయే కూటమి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తానికి 2వ సంతకం చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించినందున రాబోయే శాసనసభ ఎన్నికలలో గన్నవరం నుంచి ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఓట్లువేసి జగన్ రెడ్డి విధ్వంసక పాలనకు తెరదించాలని పిలుపునిచ్చారు.

## కూటమి గెలుపుతోనే స్వర్ణాంధ్ర సాకారం

- రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తునిచ్చేది కూటమి మాత్రమే
- దుర్మార్గ వైసీపీని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధమైపోయారన్న వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): కూటమి అభ్యర్థుల గెలుపుతో మాత్రమే స్వర్ణాంధ్ర సాకారమవుతుందని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు పెదపారుపూడి మండలం జువ్వనపూడి, ఈదులమద్దాలి, గురువిందగుంట, మహేశ్వరపురం, దూలవానిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పెదపారుపూడిలో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజల జీవితాలు నాశనమైపోయాయి. తాగునీటికి సాగునీటికి కూడా అర్రులు చాచాల్సిన పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. ఒకప్పుడు చంద్రబాబు సామాజిక న్యాయానికి, రాష్ట్రాభివృద్ధికి ప్రాధాన్యమిస్తే.. జగన్ రెడ్డి దోపిడీ దుర్మార్గాలకు అధిక ప్రాధాన్యమిచ్చాడన్నారు. నిజం చెప్పు జగన్ రెడ్డీ అని ఒక చెల్లి అడుగుతోంది. న్యాయం చేయి జగన్ రెడ్డీ అని మరో చెల్లి అడుగుతోంది. ఇక్కడుంటే నా ప్రాణాలకు భరోసా లేదని తల్లి అమెరికా పారిపోయింది. అలాంటి జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజల్ని నా అక్క చెల్లెమ్మలు అనడం హాస్యాస్పదమన్నారు. ఇంట్లో వారికి న్యాయం చేయలేని సన్నాసులు.. రాష్ట్రాన్ని ఉద్ధరిస్తానన్నట్లు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు ప్రజలతా సిద్ధమైపోయారన్నారు. కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకుందాం. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చుకుందాం అన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏమి ఉద్ధరించారని ఓటేయాలో సమాధానం చెప్పాలన్నారు. దుర్మార్గాలు, దురాగతాలు చేసినందుకు వైసీపీకి ఓటేయాలా అని ప్రశ్నించారు. బాబును రప్పిద్దాం బంగారు భవిష్యత్తును సాధించుకుందామని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్, సూరపనేని సత్యనారాయణ,సూరపనేని రమణ బాబు,మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు, చిలక ఆంజనేయులు, క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి విజయ్ కుమార్,అభిమన్యుడు,జేమ్మి బాబు,దగాని లెనిన్, కలపాల కిషోర్,పిట్టు సురేష్,గుండపనేని శ్రీనివాసరావు,చిలక ధనరాజ్,బాబురావు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ప్రాణాలతో రాజకీయం చేస్తున్న జగన్ రెడ్డి

- సొంత పార్టీ నేతలే వైసీపీ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నారు : ఎం. ధారునాయక్



మాచర్ల (చైతన్యరథం) : వైసీపీ పాలనలో పేదల ప్రాణాలతో రాజకీయం చేయడం బాధాకరమని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద అన్ని వ్యవస్థలు ఉన్నప్పటికి పింఛన్ల పంపిణీ ఇంటింటికి చేపట్టకుండా బ్యాంకు ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ చేయడం బాధాకరమని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం మానుకోవాలని ధారునాయక్ వ్యాఖ్యానించారు. జగన్ వ్యవహరి స్తున్న తీరుపట్ల సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తు న్నారని... సొంత పార్టీ కార్యకర్తలే జగన్మోహ న్‌రెడ్డిపై నమ్మకం లేక ఆపార్టీకి దూరమౌతున్నారని అన్నారు. శుక్రవారం మాచర్ల రూరల్ అస్నాబాద్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ధారునాయక్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 15 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి ధారునాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్‌రెడ్డి పాలనలో మోసపూరిత హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. గత ఐదేళ్లలో అనేక మంది గిరిజనులను జగన్ రెడ్డి పొట్టనబెట్టుకున్నారని, గిరిజనులపై దాడులు చేసిన గుండాలకు మనం ఓటు వేయాలా అని ప్రశ్నించారు. అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని ప్రజలు నిర్ణయించుకున్నారని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల పార్టీ అధ్యక్షులు నేరేటి వీరాస్వామి యాదవ్, శ్రీను నాయక్, బాన వత్ వెంకటేశ్వర్లు నాయక్, రామావత్ గుండ్ల నాయక్, రామావత్ రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాపురంలో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం



శ్రీశైలం (చైతన్యరథం): మహానంది మండలం సీతారామాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం శ్రీశైలం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి నిర్వహించారు. అడు గడుగునా సీతారామ పురం గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు.. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో తీర్పు మీదేదని ఆయన అన్నారు. అసమర్థ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హయంలో రైతులు సర్వనాశనం అయ్యారని ఆయన అన్నారు. రైతన్న రాజ్యం మరలా రావాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ రాజ్యాన్ని తెచ్చుకుందామని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

## రాజకీయ లబ్ధికోసం అవ్వాతాతలను కష్టపెట్టడం దుర్మార్గం : వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): దేశంలో ఎక్కడా పెన్షన్లు ఇవ్వడం లేదా.. రాజకీయ లబ్ధి కోసం జగనన్న ప్రభుత్వం అవ్వా తాతలను కష్టపెట్టడం దుర్మార్గమని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కావడానికి వాళ్ళలా, చీప్ ట్రిక్స్ చేయను, ప్రజలకు మంచి చేస్తూ వారి అభిమానాన్ని పొందడమే నేను ఎంచుకున్న దారి అని గుడ్లవల్లేరు మండలంలో వెనిగండ్ల రాము అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సమస్యలను పరిష్కరించాలని రాముకు ప్రజలు విజ్ఞప్తి చేశారు. 20 ఏళ్ల నీ ఎమ్మెల్యే గిరిలో మా కోసం ఏం చేశావని ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము గుడివాడ ఎమ్మెల్యే ఉందా? గుడివాడ నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని, వొమ్ము కానివ్వను. కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరిస్తున్న, గుడివాడ ప్రజలకు మంచి చేయడానికి ఎంత ఎవరికైనా వెళతాను. ఇక నా జీవితమంతా గుడివాడ ప్రజలతోనే నడుస్తుందని మాట ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ,మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరితో కలిసి రెడ్డిపాలెం, వడ్లమన్నాడు, కొండిపాలెం, ఉలవలపూడి, వేమవరం, కవుతరం,పశుబొట్లపాలెం, వెనుతురుమిల్లి, గుడ్లవల్లేరు గ్రామాల్లో రాము రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి,డోకిపర్రు, మామిడికోళ్ల, కౌతవరం ఒకటో వార్డు, గుడ్లవల్లేరు మండలాల టిడిపి కమిటీ సభ్యులు,గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే బ్రాహ్మణ సంక్షేమం

- వైసీపీ పాలనలో బ్రాహ్మణులపై పెరిగిపోయిన దాడులు
- కూటమి మేనిఫెస్టోలో బ్రాహ్మణ సాధికారతకు పెద్దపీట
- ఒంగోలులో రాష్ట్ర బ్రాహ్మణ సాధికార ఆత్మీయ సమావేశం పాల్గొన్న బుచ్చిరాం ప్రసాద్



**ఒంగోలు (చైతన్యరథం):** బ్రాహ్మణులు సర్వేజనా సుఖినోభవంతు అని అందరి మంచిని కోరేవారని, అటువంటి వారిపై వైసీపీ హయాంలో దాడులు సర్వసాధారణంగా మారాయని టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు బుచ్చిరాం ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణులపై దాడి చేయడం సమాజానికి మంచిది కాదని అన్నారు. శుక్రవారం ఒంగోలులో రాష్ట్ర బ్రాహ్మణ సాధికార కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బుచ్చిరాం ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణులకు ఏం ఒరగబెట్టిందో చెప్పాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి బ్రాహ్మణ వ్యతిరేకి కాబట్టే ఆగమశాస్త్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వంలో బ్రాహ్మణులకు జరిగిన మేలుపై ఆధారాలు, అంకెలతో సహా చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. చంద్రబాబు ప్రభుత్వం లక్షా 62వేల బ్రాహ్మణ కుటుంబాలకు న్యాయం చేసిందని, తనతో చర్చకు రావడానికి వైసీపీ నేతలు సిద్ధమా? అని ప్రశ్నించారు. ఇటీవల కూటమి పార్టీలు విడుదల చేసిన మేనిఫెస్టో బ్రాహ్మణులకు ఎంతో మేలు చేస్తుందని, ఎన్డీయే అధికారంలోకి రాగానే హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు నిర్ణయం హర్షదాయకమన్నారు. ప్రైవేటు దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు కనీస వేతనం ఉండేలా చట్టం చేస్తామని, వార్షిక ఆదాయం రూ.50 వేల పైబడి ఉన్న ఆలయాల్లో అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలకు, వార్షిక ఆదాయం రూ.50 వేల లోపు ఉన్న ఆలయాల్లో పనిచేసే అర్చకులకు ధూప, దీప నైవేద్యం క్రింద రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వైదిక, ఆగమ శాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడంతో పాటు... తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతకు వేయి కాళ్ళ మండపం వంటి చారిత్రక కట్టడాల పునరుద్ధరణ చేపడతామన్నారు. దేవాలయాలకు రక్షణ కల్పించటమే కాక వైసీపీ హయాంలో హిందూ దేవాలయపై దాడులు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. అందుకోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పురోహితులను, వంట బ్రాహ్మణులను కుల వృత్తిగా గుర్తించి, గౌరవిస్తామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీని బలోపేతం చేసి బ్రాహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామన్నారు. తిరుపతి సహా అన్ని దేవాలయాల్లో అర్చకులతో పాటు ఒక బ్రాహ్మణుణ్ణి ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమిస్తామన్నారు. తద్వారా ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు సంప్రదాయ బద్ధంగా ఉంటాయన్నారు. బ్రాహ్మణులూ అపరకర్మలు చేసుకోవ డానికి ప్రతి నియోజకవర్గంలో ఒక బ్రాహ్మణ భవనం కట్టించి ఇస్తామన్నారు. దీని ద్వారా వైదిక సంప్రదాయం నిరాటంకంగా సాగుతుందన్నారు. వేదవిద్యను అభ్యసించిన నిరుద్యోగులకు యువగళం పథకం క్రింద రూ. 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. చంద్రబాబు నాయుడుతోనే బ్రాహ్మణ సంక్షేమం సాధ్యమని బ్రాహ్మణులంతా ఏకమై ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయాలని బుచ్చిరాం ప్రసాద్ కోరారు.

## ఐదేళ్లుగా రాష్ట్రానికి పట్టిన శని 10 రోజుల్లో పోతుంది

### – గణపవరంలో లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ప్రత్తిపాటి ప్రచారం



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఐదేళ్లుగా రాష్ట్రానికి పట్టిన శని 10 రోజుల్లో పోతుందని కూటమి అభ్యర్థులు ప్రత్తిపాటి పుల్లారావు, లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి ప్రభుత్వం కావాలో, రానున్న ఐదేళ్ళు, తర్వాతి తరాల భవిష్యత్ ను ఈ ఎన్నికలే నిర్ణయించబోతున్నాయని అన్నారు. శుక్రవారం నాదెండ్ల మండలం గణపవరంలో ప్రత్తిపాటి, లావు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి పుల్లారావు... ప్రజలంతా బటన్లు నొక్కి జగన్‌రెడ్డిని తాడేపల్లి ప్యాలెస్‌ను ఖాళీ చేయించే సమయం మే 13 అని వ్యాఖ్యానించారు. ఐదేళ్ల భవిష్యత్తు కోసం ఈ పది రోజులు కష్టపడాలని, రాబోయే ఐదేళ్లు యువత, రైతుకు భవిష్యత్తు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలన్నీ ఇప్పుడు తీసుకునే నిర్ణయం మీదనే ఆధారపడి ఉంటాయన్నారాయన. వైసీపీ మేనిఫెస్టో సొంతపార్టీలోనే నీరసం తెచ్చిందని, పార్టీ కనుమరుగయ్యే పరిస్థితుల్లో వారి తరఫున బయటకు వచ్చేవారు తగ్గిపోతున్నారన్నారు. తెలుగుదేశం బాండ్ పేపర్లు చూసిన తర్వాత ఫ్యాన్‌కు ఓటేద్దామనే ఆలోచనలు అంతా మానుకుంటున్నారని, సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి వర్గానికి ఏదొక రూపంలో మేలు జరగబోతుందన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. అవ్వాతాతలకు ఇం టివద్దనే పింఛన్లు ఇవ్వకుండా ఉసురు పోసుకుంటున్న జగన్‌కు ప్రజాకోర్టులో శిక్ష తప్పదన్నారు. ఆ విషయంలో ప్రతి మరణానికి జగన్‌ను, సీఎస్‌లే బాధ్యుల్ని చేయాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డికి రోజూ ఎవరో ఒకరు చనిపోతే గానీ నిద్రపట్టదా అని ప్రశ్నించారు. ఒకవైపు జే బ్రాండ్ మద్యం, మరోవైపు ఇలాంటి అరాచక నిర్ణయాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ప్రజల ఆస్తులను కాజేసేందుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారన్న ప్రత్తిపాటి ఆ విషయంలో ప్రజలంతా చైతన్యవంతులు కావడం మంచిదయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే తొలి సంతకం డీఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై చేస్తారని తెలిపారు.

**అభివృద్ధి కావాలో... అరాచకం కావాలో ప్రజలే తేల్చుకోవాలి : ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు**

ఈరోజు ప్రజలందరి ముందు 3 ప్రశ్నలు ఉన్నాయన్నారు. సాగు నీరు కావాలా సారాయి కావాలా? వచ్చే ఐదేళ్లకు గంజాయి కావాలా లేక ఉద్యోగాలు కావాలా? రోజు రోజుకీ పెరిగిపోతున్న విద్యుత్ ఛార్జీలు కావాలా లేక ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు కావాలా? అన్నది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు లావు. సారాయి అమ్మడంలో ప్రభుత్వం ఖర్చు చేసిన దాంట్లో 10 శాతం సాగునీటిపై ఖర్చు చేసి ఉంటే ఈ ఏడాది రైతులు పడుతున్న ఇబ్బందులు తప్పకుండా పడేవారు కాదన్నారు. అందరికీ ఉపయోగపడే పథకానికి ఎందుకు ఖర్చు చేయడం లేదో తనకు అర్థం కాలేదన్నారు. ఇదే సమయంలో టన్నుల కొద్దీ గంజాయి పట్టుబడుతుంది గానీ పదుల కొద్దీ పరిశ్రమలు కూడా రావడం లేదన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు వస్తే అందరికీ వస్తాయా లేక ఒక కులానికే వస్తాయా అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నను కూడా గ్రామాల్లో ఉన్న అన్ని పార్టీల నాయకులను అడగాలని సూచించారు. అలానే ప్రతీ ఇంట్లో కూడా ఖర్చులు పెరిగిపోయాయని, కరెంట్ ఛార్జీలూ పెరిగాయని, దాన్ని నుంచి ఉపశమనం కలిగించేందుకే ఉచితంగా సిలిండర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు లావు. వీటితో పాటు 18 ఏళ్లు దాటిన మహిళలు అందరికీ నెలకు రూ.1500, దాంతో పాటుగా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే ఇంట్లో ఎంతోకొంత డబ్బులు మిగులుతాయనే ఉద్దేశంతోనే చంద్రబాబు ఆ నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఇవన్నీ కూడా కులమతాలకు అతీతంగా జరిగే మంచి పనులు అన్నారు ఎంపీ లావు. వైకాపా వాళ్లు ముస్లిం మైనార్టీల్లో అన్ని రకాలుగా అపోహలు సృష్టించేందుకు యత్నిస్తారని, తెలుగుదేశం, జనసేనతో సహా కూటమి మొత్తం ముస్లింల 4% రిజర్వేషన్లకు కట్టుబడి ఉండామన్నారు. ఐదేళ్లలో నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో 50 షాదీఖానాలు నిర్మించి ఇస్తానని ఇప్పటికే హామీ ఇచ్చానన్నారు. అవసరమైతే గణపవరంలో కూడా ప్రత్తిపాటి పుల్లారావు ద్వారా వస్తే తప్పకుండా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రత్తిపాటి పుల్లారావును జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏ సమయంలో వెళ్లి తలుపు తట్టినా పనిచేసి పెడతారని అన్నారు. ప్రత్తిపాటిపై పోటీ చేస్తున్న వ్యక్తి ప్రవర్తన, వ్యక్తిత్వాన్ని అందరూ తెలుసుకోవాలని అన్నారు. గతంలో తెలుగుదేశం నేత పట్టాభిని దుర్భాషలాడుతూ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడిన ప్రసంగాన్ని సభికులకు వినిపించారు. దయచేసి ప్రత్తిపాటి పుల్లారావుతో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## వింజమూరు ఇందిరానగర్‌లో వైసీపీ ఖాళీ..!



### - ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ సమక్షంలో టీడీపీలోకి చేరికలు

**ఉదయగిరి (చైతన్యరథం):** వింజమూరు మండల హెడ్క్వటర్ పరిధిలోని ఇందిరానగర్ కు చెందిన సుమారు 10 కుటుంబాలు వారు వైసీపీని వీడి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కాకర్ల సునీల్ తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలనీ వసూలు మాట్లాడుతూ ఇందిరానగర్ కాలనీలో ఉన్నప్పటికీ మా బాగోగుల గురించి ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదని కాకర్ల సురేష్ మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. మా సమస్యలు నేరుగా సురేష్ అన్నకు తెలుపుతామని వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే అయిన తర్వాత కృషి చేయాలి అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు.

**వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారు**

పెద్దపాటి మాపాశ,పెద్దపాటి నాగుర్,పెద్దపాటి షఫీ, షేఖ్ ఖజమస్తాన్, షేఖ్ నాయబ్ రసూల్, షేక్ రసూల్, షేక్ భదుల్ల, తదితరులు ఉన్నారు. తెలుగుదేశం నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వనిపెంట సుబ్బారెడ్డి మరియు కో ఆప్షన్ రఫీ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# తాగించారు.. తూగించారు


గత టిడిపి ప్రభుత్వంతో పోలిస్తే
100 శాతం పైగా
పెరిగిన మద్యం అమ్మకాలు
2014-2019
రూ.75,285.97 కోట్లు
2019-2024
రూ.1.54 లక్షల కోట్లు